

# చైతన్యరథం



సమాజమే దేవాలయం. ప్రజలే దేవుళ్ళు



మేదరమెట్లలోనూ జగన్ అబద్ధాల విషపు జల్లు: అచ్చెన్నా 9

బీజేపీ నేతలతో పవన్ భేటీ 9

'సిద్ధం' సభ కోసం వైసీపీ అరాచకం 4


**Voice of the leader**

టీడీపీ-బీజేపీ-జనసేన కూటమి స్వీప్ చేయడం ఖాయం. ఏపీలో అత్యధిక స్థానాల్లో మా కూటమి విజయం సాధిస్తుంది. మూడు పార్టీలు కలిసి ఈ నెలలోనే ప్రచారం మొదలు పెడతాం. రాష్ట్రాభివృద్ధి, ఉజ్వల భవిష్యత్ కోసమే ఎన్డీఏలో భాగస్వాములయ్యాం. జగన్ రాష్ట్రాన్ని సర్వనాశనం చేశారు. రాష్ట్రాన్ని 20 ఏళ్లు వెనక్కి నెట్టారు. ఏపీని ప్రగతిపథంలో నడపాలంటే కేంద్ర సహకారం అవసరం. - నారా చంద్రబాబునాయుడు



# 'సిద్ధం'గా లేనన్న సీఎం!

- ❑ చివరి సభలో చేతులెత్తేసిన జగన్‌రెడ్డి
- ❑ తెదేపా కూటమితో వెన్నులో వణుకు
- ❑ అధికారం పోయినా బాధపడనన్న జగన్
- ❑ వైసీపీ మేనిఫెస్టో విడుదల వాయిదా
- ❑ నాలుగుసార్లు ఆలోచించి హామీలివ్వాలట
- ❑ మరి మద్యనిషేధం, సీపీఎస్ రద్దు సంగతేంటో?
- ❑ మాటల్లో భయం.. కదలికల్లో బెరుకు..
- ❑ ప్రసంగమంతా చంద్రబాబు నామస్మరణే!

రాష్ట్రంలో ఎన్నికలు ముంచుకొస్తున్న తరుణం. అధికారపార్టీ నిర్వహించిన ఆఖరి 'సిద్ధం' సభలో పార్టీ కార్యకర్తలు, పరిశీలకులు ఊహించినదానికి భిన్నంగా ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి తన బేలతనాన్ని బయటపెట్టుకున్నారు. ఇప్పటికే మూడు సభలు జరిపి, చివరిదైన బాపట్ల జిల్లా మేదరమెట్ల సభలో.. బ్రహ్మాండాన్ని బద్దలు చేస్తామన్న బిల్డప్ ఇచ్చుకున్నారు. తమ పార్టీ ఎన్నికల ప్రణాళిక (మేనిఫెస్టో)ను విడుదల చేస్తామని ప్రచారం చేసుకున్నారు. చివరి క్షణంలో మాత్రం.. తూచ్, మేమింకా సిద్ధంగా లేమంటూ సీఎం చేతులెత్తేశారు. మేనిఫెస్టోను ఇప్పుడు కాదు తర్వాత విడుదల చేస్తామని ప్రకటించారు. సిద్ధం బిల్డప్‌ను కాస్త ఎక్కువగానే ఊహించుకుంటూ సభకు వచ్చిన వైసీపీ నాయకులు, శ్రేణులు.. జగన్ ప్రసంగం తీరుకు నివ్వెరపోయారు.

పచ్చి అబద్ధాలను కూడా వాస్తవాలకంటే బలంగా ప్రజలకు చెప్పే ముఖ్యమంత్రి జగన్‌రెడ్డి ప్రసంగంలో తడబాటు, రానున్న ఎన్నికల ఫలితాలపట్ల భయం, ఆత్మస్థైర్యం లోపించటం స్పష్టంగా కనిపించింది. సంక్షేమ పథకాల కొనసాగింపు, పేదల ఉన్నతి కోసమే అధికారం కోరుకుంటున్నానన్న జగన్ రెడ్డి.. అధికారం పోయినా భయపడనంటూ మరోసారి పాత స్వరాన్నే అందుకోవడంతో వైసీపీ విస్తుపోయింది. పార్టీ నేతలు, శ్రేణులు షాక్‌కి గురయ్యారు. సిద్ధం సభను సింహావలోకనంగా చూస్తే.. ఎక్కడో తేడా కొడుతోందన్నది పరిశీలకుల మాట.

### తెదేపా కూటమితో జగన్‌రెడ్డిలో వణుకు

రానున్న ఎన్నికల కురుక్షేత్రానికి 'సిద్ధం'గా ఉన్నామని చెబుతూ వచ్చిన సీఎం -సన్నద్ధతపై నమ్మకమైన వివరణ ఇవ్వలేకపోయారు. అసలు ఆ ఊసే ఎత్తకుండా.. అరగంట పాటు తెదేపా-జనసేన-బీజేపీ కూటమిపై అక్కసు వెళ్లగక్కారు. ప్రజాస్వామ్యంలో పొత్తులు అనైతికమంటూ విడ్డూరంగా మాట్లాడారు. ఇదే.. రాష్ట్రంలో చోటుచేసుకున్న సరికొత్త రాజకీయ పునరేకీకరణ -జగన్‌రెడ్డి వెన్నులో వణుకు పుట్టిస్తోందని చెప్పే ఉదంతమైంది. దాదాపు వందసార్లు చంద్రబాబు పేరు ఉచ్ఛరించారు. కొత్త కూటమి కూర్పును భగ్నం చేయటానికి.. పన్నిన కుట్రలన్నీ విఫలమవడంతో రానున్న ఎన్నికల్లో తన ఓటమి అనివార్యతను ముఖ్యమంత్రి జగన్‌రెడ్డి ఇలా అంగీకరించారని పరిశీలకులు విశ్లేషిస్తున్నారు. 2014లో బీజేపీతో పొత్తు ఉన్నా రాష్ట్రానికి ప్రత్యేక హోదా ఎందుకు రాలేదన్న ఆయన.. గత ఐదేళ్లుగా తానేంచేశారో చెప్పే ప్రయత్నం మాత్రం చేయలేదు.

- మిగతా 2లో...

57 కౌంట్‌డౌన్

## కామెంట్రీ



అనుకున్నదొక్కటి, అయ్యిందొక్కటి.. బోల్తా కొట్టిందిలే బుల్ బుల్ పిట్ట -అని పాడుకుంటూ బయటికొచ్చారు 'సిద్ధం' సభికులు. నాల్గవ అంకంలో నిర్వహించిన 'సిద్ధం' సభ.. అట్టర్ ఫ్లాప్ అనడానికి ఇదే నిదర్శనం.

జగను స్వరం వణికింది
చలీ జ్వరం వచ్చినట్టు!
మూక నీరు గారింది..
మైకమంత దిగినట్టు..!!

నాలుగంటె నాలుగే
సాగినాయి 'సిద్ధాలు'..
తత్వమంత బోధపడి..
తాడేపల్లి దిగాలు!!

ఇంతలేదు అంతన్నరు
బిల్డప్పుల బాబాయిలు..!
పిసరంతా లేదు సుమా
వెనుదిరిగను సభికులు..!?

బాబు బలం తెలిసింది..
పవను పవరు తగిలింది..
కమల విభుల సాక్షిగా
కథ కంచికి.. జగనింటికి!!

-మహాదేవ



# "నిజం గెలవాలి"కి వారం పాటు విరామం

### నారా భువనేశ్వరికి హెరిటేజ్, ఎన్టీఆర్ ట్రస్ట్ మీటింగ్‌లు ఉండడమే కారణం

- ◆ చంద్రబాబు అరెస్టుపై మనోవేదనతో చనిపోయిన కుటుంబాలకు అండగా భువనేశ్వరి పర్యటనలు
- ◆ ఇప్పటికి వరకు 149 బాధిత కుటుంబాలను పరామర్శించి ఆర్థిక సాయం
- ◆ 66 అసెంబ్లీ నియోజకవర్గాల్లో 6,092 కిలోమీటర్ల మేర భువనేశ్వరి పర్యటన
- ◆ చంద్రబాబు జైల్లో ఉన్న సమయంలో చంద్రగిరిలో మొదలైన నిజం గెలవాలి కార్యక్రమం

2

# ఆ భూములు వెనక్కి..

- ● నాలెడ్జ్ హబ్, సైన్స్ సిటీ పేరిట 17వేల ఎకరాల సేకరణ
- ● పరిశ్రమలూ రాలేదు.. ఉద్యోగాలూ కల్పించలేదు
- ● వేలకోట్ల భూదందాకు వైసీపీ సర్కారు విశ్వప్రయత్నం
- ● అధికారంలోకి వచ్చాక భూములు వెనక్కి తీసుకుంటాం
- ● ఉరవకొండ సభలో యువనేత లోకేష్ హెచ్చరిక

3



# “నిజం గెలవాలి”కి వారం పాటు విరామం

## నారా భువనేశ్వరికి హెరిటేజ్, ఎన్టీఆర్ ట్రస్ట్ మీటింగ్‌లు ఉండడమే కారణం

- చంద్రబాబు అరెస్టుపై మనోవేదనతో చనిపోయిన కుటుంబాలకు అండగా భువనేశ్వరి పర్యటనలు
- ఇప్పటికి వరకు 149 బాధిత కుటుంబాలను పరామర్శించి ఆర్థిక సాయం
- 66 అసెంబ్లీ నియోజకవర్గాల్లో 6,092 కిలోమీటర్ల మేర భువనేశ్వరి పర్యటన
- చంద్రబాబు జైల్లో ఉన్న సమయంలో చంద్రగిరిలో మొదలైన నిజం గెలవాలి కార్యక్రమం
- ఆయా ప్రాంతాల్లో మహిళలు, విద్యార్థులు, చేనేతలతో సమావేశాలు, కార్యక్రమాలు







అమరావతి:- నిజం గెలవాలి పేరుతో గత ఏడాది అక్టోబర్ నుంచి నారా భువనేశ్వరి రాష్ట్ర వ్యాప్తంగా పర్యటిస్తున్నారు. సెప్టెంబర్ 9వ తేదీ నారా చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టు అనంతరం ఆయనను 53 రోజుల పాటు రాజమండ్రి సెంట్రల్ జైలులో ఉంచారు. చంద్రబాబు అక్రమ అరెస్టును తట్టుకోలేక అనేక మంది కార్యకర్తలు తీవ్ర మనోవేదనకు గురై ప్రాణాలు కోల్పోయారు. చంద్రబాబు అరెస్టుపై ఆవేదనతో ప్రాణాలు కోల్పోయిన తెలుగు దేశం పార్టీ కార్యకర్తలు, చంద్రబాబు అభిమానుల కుటుంబాలకు పార్టీ అండగా ఉండాలని నిర్ణయించింది. దీనిలో భాగంగా చంద్రబాబు సూచనల మేరకు ఆయన సతీమణి నారా భువనేశ్వరి బాధిత కుటుంబాల వద్దకు వెళ్లి పరామర్శించారు. వారికి ఆర్థిక సాయం చేశారు. ఇంటిపెద్ద మృతితో అనాధలైన ఆ కుటుంబ సభ్యులకు భరోసా కల్పిస్తున్నారు. చంద్రబాబు నాయుడు జైల్లో ఉన్న సమయంలోనే నిజం గెలవాలి పేరుతో భువనేశ్వరి ఈ కార్యక్రమాన్ని మొదలు పెట్టారు. అక్టోబర్ 25 తేదీన చంద్రబాబు జైలులో ఉన్న సమయంలోనే భువనేశ్వరి ఉమ్మడి చిత్తూరు జిల్లాలో నిజం గెలవాలి కార్యక్రమాన్ని మొదలుపెట్టారు. చంద్రగిరి నియోజకవర్గంలో రెండు బాధిత కుటుంబాలను పరామర్శించి నిజం గెలవాలి సభలో పాల్గొన్నారు. చంద్రబాబు అక్రమ అరెస్టుపై ప్రజలను చైతన్య పరిచేలా....ప్రభుత్వ కుట్రలను ప్రశ్నిస్తూ భువనేశ్వరి కార్యక్రమాల్లో పాల్గొనడం ప్రారంభించారు. అక్టోబర్ 25, 26, 27 తేదీల్లో చంద్రగిరి, తిరుపతి, శ్రీకాళహస్తి అసెంబ్లీ నియోజకవర్గాల పరిధిలో 8 బాధిత కుటుంబాలను పరిమర్శించారు. తదుపరి విజయనగరం జిల్లాలో బాధిత కుటుంబాల పరామర్శకు భువనేశ్వరి బయలుదేరిన సమయంలో చంద్రబాబుకు బెయిల్ వచ్చింది. దీంతో కొన్ని రోజుల పాటు ఆమె నిజం గెలవాలి కార్యక్రమానికి విరామం ఇచ్చారు. చంద్రబాబు విడుదల అనంతరం యధావిధిగా తెలుగుదేశం పార్టీ కార్యక్రమాలు మొదలయ్యాయి. అటు లోకేష్ యువగళం ప్రారంభించగా...ఇటు చంద్రబాబు కూడా జిల్లాల్లో పర్యటనలు చేశారు. దీంతో మళ్లీ బాధిత కుటుంబాల పరామర్శ కార్యక్రమాన్ని భువనేశ్వరి కొనసాగించాలని నిర్ణయించారు. జనవరి 3వ తేదీ నుంచి మళ్లీ నిజం గెలవాలి కార్యక్రమాన్ని ప్రారంభిచారు. జనవరి 3, 4,5 తేదీల్లో ఉత్తరాంధ్రలోని విజయనగరం, బొబ్బిలి, ఎచ్చెర్ల, పాలకొండ, ఆముదాల వలస, విశాఖ పట్నం నార్త్, సౌత్, గాజువాక అసెంబ్లీ ల పరిధిలో 15 బాధిత కుటుంబాలను పరామర్శించారు. అనంతరం ప్రతి వారంలో 4 రోజుల పాటు ఆమె పర్యటనల్లో ఉంటున్నారు. ప్రతి బాధిత కార్యకర్త కుటుంబాన్ని పలకరిస్తున్నారు. వారి సమస్యలు, బాధలు వింటున్నారు. ఒక్కో కుటుంబానికి రూ.3 లక్షల ఆర్థిక సాయం చేస్తున్నారు. పిల్లల చదువులకు సాయం చేస్తున్నారు. ముందుగా చెక్కుల రూపంలో సాయం అందించారు...తరువాత నేరుగా వారి బ్యాంక్ ఖాతాకే సాయం మెత్తం జమ అయ్యే ఏర్పాటు చేశారు. ఇప్పటి వరకు 66 నియోజకవర్గాల్లో భువనేశ్వరి 149 మంది బాధిత కటుంబాల వద్దకు వెళ్లి వారికి సాయం చేశారు. 66 అసెంబ్లీ నియోజకవర్గాల్లో 6,092 కిలోమీటర్ల మేర భువనేశ్వరి పర్యటించారు. నిజం గెలవాలి కార్యక్రమంలో బాధిత కుటుంబాలను కలవడంతో పాటు మహిళలు, గిరిజనులు, విద్యార్థులు, చేనేతలతో భువనేశ్వరి సమావేశం అవుతున్నారు. వారి సాధక బాధకాలు వింటున్నారు. వారి కష్టాలు విని వారికి భరోసా ఇస్తున్నారు. త్వరలో వచ్చే ప్రభుత్వంలో అన్ని వర్గాలకు న్యాయం జరుగుతుందని ధైర్యం చెపుతున్నారు.

### హెరిటేజ్ మీటింగ్‌ల కోసం ఒక వారం విరామం..

నిర్విరామంగా సాగుతున్న నిజం గెలవాలి కార్యక్రమానికి భువనేశ్వరి వారం విరామం ఇచ్చారు. హెరిటేజ్ ఫుడ్స్ ఎండీగా ఈ వారంలో జరిగే బోర్డు మీటింగ్స్ కు భువనేశ్వరి హాజరుకావాల్సి ఉంది. నిజం గెలవాలి కార్యక్రమం కారణంగా ఆమె సమయం పూర్తిగా పర్యటనలకే కేటాయిస్తున్నారు. జిల్లాకు వెళ్లిన ప్రతి సారీ 4 నుంచి 5 రోజులు అక్కడే ఉండాల్సి వస్తోంది. దీంతో హెరిటేష్ ఎండీగా ఉన్న భువనేశ్వరి ఆ పనులు  చూసుకునేందుకు సమయం పెట్టాల్సి ఉంది. ఈ కారణంగా ఒక వారం పాటు విరామం ఇచ్చి ఆ పనులు చూసుకోనున్నట్లు తెలిపారు. వీటితో పాటు ఎన్టీఆర్ మెమోరియల్ ట్రస్ట్ కార్యకలాపాలను సైతం సమీక్షించుకునేందుకు ఆమె సమయం వెచ్చించనున్నారు. మళ్లీ వచ్చేవారం నుంచి భువనేశ్వరి నిజం గెలవాలి కార్యక్రమం యధావిధిగా సాగనుంది. మొత్తం 206 మంది అభిమానులు చంద్రబాబు అరెస్టు సమయంలో ఆవేదనతో ప్రాణాలు కోల్పోయినట్లు పార్టీ వర్గాలు తేల్చాయి. అన్ని కుటుంబాలను కలిసే వరకు నిజం గెలవాలి కార్యక్రమం నిర్వహించాలని భువనేశ్వరి నిర్ణయించారు.

మొదటి పేజీ తరువాయి..

# ‘సిద్ధం’గా లేనన్న సీఎం!

### వైరుద్ధ్యాలతో కూడిన ప్రసంగం

ఆకాశంలో నక్షత్రాలెన్నిఫుంటాయో ఆ మేరకు ప్రజలు తనతోనే ఉన్నారని.. కనుకనే తాను ఎన్నికల్లో సింహంలా సింగిల్‌గానే పోటీ చేస్తున్నానని చెప్పుకున్న జగన్‌రెడ్డి.. తెదేపా కూటమిపట్ల చేసిన వ్యాఖ్యలు ఆయనలో పాతుకున్న భయాన్ని, ఎన్నికల ఫలితాలపట్ల నైరాశ్యాన్ని స్పష్టం చేశాయి. రాష్ట్ర ప్రజలకు ఎంతో మంచి చేశానని, గడప గడపకు సంక్షేమాన్ని అందించాను గనుక తన విజయం ఖాయమని చెప్పుకోచూసిన జగన్ రెడ్డి.. ప్రతి ఓటరు మరో వందమందికి తాను చేసిన మంచిని వివరించి తనకు మరోసారి అధికారం వచ్చేలా చూడాలని కోరటం ఆయన మానసిక స్థితిలోని వైరుద్ధ్యాలను వెల్లడించింది.

### ఆలోచించకుండా హామీలిచ్చాను

నాయకుడెలా ఉండాలంటే.. ప్రజలకు ఒక మాట (హామీ) ఇచ్చే ముందు ఒకటికి నాలుగుసార్లు ఆలోచించాలని ముఖ్యమంత్రి జగన్‌రెడ్డి మేదరమెట్ల సిద్ధం సభలో సెలవిచ్చారు. ఆయన ఎంత అలవోకగా అబద్ధాలు చెప్పగలరో, తాను చెప్పుకునే విశ్వసనీయత, విలువలపట్ల ఆయనకు ఎంత నిబద్ధత ఉందో ఈ వ్యాఖ్యతో వెల్లడైంది. అంత లోతుగా ఆలోచించి ఇచ్చిన హామీలు.. మద్యనిషేధం, సీపీఎస్ రద్దును ఎందుకు అమలు చేయలేదో తన పార్టీ కార్యకర్తలకైనా వివరించటానికి, తద్వారా ప్రజలకు తెలియజేయటానికి ముఖ్యమంత్రి ఏమాత్రం ప్రయత్నం చేయలేదు.

నవరత్నాలు, మేనిఫెస్టోలో పొందుపరచిన వాటితోపాటు, తన పాదయాత్రలో ఇచ్చిన వాటితోపాటు మొత్తం 700కు పైగా హామీలిచ్చి, వాటిలో 85 శాతం అమలు చేయకుండా జగన్ రెడ్డి నిర్భీతి, నిస్సిగ్గుగా 99 శాతం అమలు చేశానని ప్రజలకు చెప్పమని తన పార్టీ కార్యకర్తలను కోరటం విలువలు లేని ఆయన వ్యక్తిత్వానికి, వంచనకు తార్కాణమే. ఇచ్చిన హామీలన్నింటిని అమలుపరచిన మాట తప్పని, మడమ తిప్పని ముఖ్యమంత్రి జగన్‌రెడ్డి చేతుల మీదుగ మేదరమెట్లలో వైసీపీ ఎన్నికల మేనిఫెస్టో విడుదల చేస్తామని విజయసాయిరెడ్డిలాంటి సీనియర్ నేతలు మీడియాకు చెప్పారు. కానీ ఇది జరగలేదు. మేనిఫెస్టో పేరుతో వైసీపీ నాయకులు, శ్రేణులను ఆఖరి 'సిద్ధం' సభకు వచ్చేలా చేయటానికి చేసిన పన్నాగమా ఇది? ఏదేమైనా.. మొత్తం 4 సిద్ధం సభలు నిర్వహించుకొని ఇంకా మేనిఫెస్టో కూడా తయారు కాలేదని బహిరంగంగా వెల్లడించటం.. సభల పేర్లలోనేగానీ ఎన్నికలకు మేమింకా సిద్ధంగా లేమని ముఖ్యమంత్రి జగన్ రెడ్డి చెప్పకనే చెప్పుకున్నాడు.

### కొత్త కలలకు తెర తీసిన ముఖ్యమంత్రి

గత ఐదేళ్లుగా తన పాలనతో నవ్యాంధ్రను అధోగతిపాలు చేసి, అన్ని వర్గాల ప్రజలను ఇక్కట్లుపాలు చేసిన ముఖ్యమంత్రి రానున్న ఎన్నికల అనంతరం ఐదేళ్లలో రాష్ట్రం, ప్రజల కోసం తాను కంటున్న కలలను మేదరమెట్లలో వివరించారు. రానున్న ఐదేళ్లలో పేదల సంకెళ్లను బద్దలు కొట్టటమే తన కల అని, ఆ కలను సాకారం చేయటానికి మరోసారి అధికారం కోరుకుంటున్నానని జగన్‌రెడ్డి సెలవిచ్చారు. పేదల ఉన్నతే ఇంకా తన లక్ష్యమైతే 2019-24 కాలంలో ఆయన చేసిందేంటి? ఈ కాలంలో ఎంతమంది పేదలను సంపన్నులుగా మార్చారో జగన్‌రెడ్డి కనీసం వివరించలేదు. ఆయన మాటల ప్రకారం.. ఈ ఐదేళ్లలో పేదరికం సంకెళ్లను తెంచటం ఆయన కల కాదనేగా అర్థం. ఈవిధంగా ముఖ్యమంత్రి చివరి సిద్ధం ప్రసంగమంతా తడబాటులు, అబద్దాలు, వైరుద్ధ్యాలు, పొంతనలేని అన్వయింపులతోనే సాగింది.

### ఐదేళ్ల తరువాత  కార్యకర్తల పట్ల కపట ప్రేమ

అధికారంలోకి వచ్చిన వెంటనే వాలంటీర్ల వ్యవస్థను ప్రవేశపెట్టి క్షేత్రస్థాయిలో సంక్షేమ పథకాల అమలులో వైసీపీ కార్యకర్తలను, స్థానిక నాయకులను నిర్వీర్యం చేసి, ఎన్నికల ముంగిట పార్టీ విజయంపట్ల వారి నిరాసక్తతను గమనించి భయానికి గురైన ముఖ్యమంత్రి జగన్‌రెడ్డి మేదరమెట్ల సభలో వారిగురించి మాట్లాడి, కార్యకర్తలకు ఉన్నత భవిష్యత్తు కల్పిస్తానని చెప్పి దువ్వే ప్రయత్నం చేశారు. దీంతో గత ఐదేళ్లుగా ఆయన చేసిన పొరపాటును జగన్ రెడ్డి స్వయంగా అంగీకరించినట్టయ్యింది. ఈ దింపుడు కళ్లెం ఆశలు ఎలాంటి ఫలితాలూ ఇవ్వవని పరిశీలకులూ పెదవి విరిచేశారు. ఏదేమైనా.. మేదరమెట్లలో ఆదివారంనాటి చివరి 'సిద్ధం' సభ.. ఎన్నికల ముంగిట వైసీపీ దయనీయ దుస్థితి, ముఖ్యమంత్రి జగన్‌రెడ్డి బేలతనం, నిస్సహాయతకు నిలువుటద్దమైంది.





# ఆ భూములు వెనక్కి..

**నాలెడ్జ్ హబ్, సైన్స్ సిటీ పేరిట 17వేల ఎకరాల సేకరణ**

**పరిశ్రమలూ రాలేదు.. ఉద్యోగాలూ కల్పించలేదు**

**వేలకోట్ల భూదందాకు వైసీపీ సర్కారు విశ్వప్రయత్నం**

**అధికారంలోకి వచ్చాక భూములు వెనక్కి తీసుకుంటాం**

**ఉరవకొండ సభలో యువనేత లోకేష్ హెచ్చరిక**

ఉరవకొండ (చైతన్యరథం): వైఎస్ హయాంలో లేపాక్షి నాలెడ్జ్ హబ్ పేరుతో 8844 ఎకరాలు భూసేకరణ చేపట్టారు. సైన్స్ సిటీ పేరుతో 8వేల ఎకరాలు భూసేకరించారు. దాదాపు 17వేల ఎకరాలు భూసేకరణ చేపట్టినా ఒక్క పరిశ్రమ రాలేదు. కంపెనీ రాలేదు. ఒక్కరికీ ఉద్యోగం దక్కలేదు. ఇదీ వైసీపీ ప్రభుత్వ నిర్వాకం. కూటమి ప్రభుత్వం ఏర్పాటైన తరువాత ఆ భూములను వెనక్కి తీసుకుంటాం. పరిశ్రమల ద్వారా ఉద్యోగాలు, ఉపాధి కల్పించే బాధ్యత తీసుకుంటామని యువనేత నారా లోకేష్ ప్రజలకు హామీ ఇచ్చారు. వైసీపీ హయాంలో ఎక్కడ చూసినా భూదందా, ఇసుక దందా తప్ప పాలన ఎక్కడుందని లోకేష్ ప్రశ్నించారు.

లేపాక్షి నాలెడ్జ్ హబ్ కోసం సేకరించిన భూముల విలువ పదివేల కోట్లు ఉంటుందని, ఆ భూమిని సీఎం మేనమామ రవీంద్రనాథ్ రెడ్డి 500 కోట్లకు కొట్టేయాలని ఎత్తుగడ వేశారన్నారు. ఎవరైతే భూములు తీసుకుని జగన్ కంపెనీల్లో పెట్టుబడులు పెట్టారో ఆ కంపెనీ దివాలా తీసిందని యువనేత వ్యాఖ్యానించారు. ఆదివారం ఉదయం ఉరవకొండలో నిర్వహించిన శంఖారావం సభలో లోకేష్ మాట్లాడుతూ -నేడు దేశంలో ఎక్కడ చూసినా అనంత కియా కార్లే కనిపిస్తున్నాయన్నారు. చెన్నకేశవస్వామి దేవాలయమున్న పుణ్యభూమి ఉమ్మడి అనంత అంటూ.. రాళ్లిస్తే రత్నాలు చేయగల గొప్ప వ్యక్తులు పుట్టిన నేలగా అభివర్ణించారు. కష్టాన్ని నమ్ముకున్న అనంత వాసుల తెగువను ప్రశంసిస్తూ.. ఎత్తిన పసుపు జెండా దించకుండా తెలుగుదేశానికి కావలి కాస్తున్న పసుపు సైన్యానికి పేరుపేరునా నమస్కారాలు ప్రకటించారు. భారీగా హాజరైన పార్టీ శ్రేణులు, ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ -పంట పొలాల్లో వాడే పురుగు మందులకంటే ప్రమాదకరమైన నాసిరకం మద్యాన్ని అమ్ముతూ రాష్ట్ర ప్రజల ఆరోగ్యంతో జగన్ చెలగాటమాడుతున్నారని లోకేష్ దుయ్యబట్టారు.

**జగన్‌కు సవాల్..**

ఈ సందర్భంగా జగన్‌కు ఛాలెంజ్ విసుర్తూ.. 'డేట్, టైం నువ్వు ఫిక్స్ చెయ్. నీ బూమ్ బూమ్ షాపు వద్దకు వెళ్దాం. ప్రజలు ఏం అనుకుంటున్నారో విందాం. నువ్వు సిద్ధమా?' అని జగన్‌ను నిలదీశారు. నాసిరకం మద్యం తాగి ముగ్గురు చనిపోయారని అనకాపల్లిలో ఓ మహిళ ఆవేదనను గుర్తు చేస్తూ, జే-బ్రాండ్ మద్యం విషంకంటే దారుణమని ఆందోళన వ్యక్తం చేశారు. జగన్‌ను కటింగ్, ఫిట్టింగ్ మాస్టర్‌గా అభివర్ణిస్తూ.. కరెంట్ ఛార్జీలు, ఆర్టీసీ ఛార్జీలు, ఇంటిపన్ను, చెత్తపన్ను, నిత్యావసర ధరలు పెంచి జనాన్ని జగన్ బాదడే బాదుడని దుయ్యబట్టారు. అన్న క్యాంటీన్, పెళ్లికానుకలు, పండుగ కానుకలు, ఫీజు రీయింబర్స్‌మెంట్, డ్రిప్ ఇరిగేషన్, 6 లక్షల మంది వృద్ధులకు పెన్షన్‌ను కట్ చేసి.. జగన్ కటింగ్ బాబాయ్ అవతారమెత్తాడన్నారు.

**మీకోసం సూపర్ -6**

ప్రజల కష్టాలు చూసి చంద్రబాబు, పవన్ సూపర్ 6 హామీలు ప్రకటించారన్నారు. టీడీపీ-జనసేన ప్రభుత్వం ఏర్పడిన ఐదేళ్లలో యువతకు 20 లక్షల ఉద్యోగాలిస్తామని, అప్పటివరకూ ప్రతి నెలా రూ.3వేలు నిరుద్యోగ భృతి కల్పిస్తామన్నారు. స్కూల్‌కు వెళ్లే ప్రతి విద్యార్థి తల్లిదండ్రులకు ఏడాదికి రూ.15వేలు ఇస్తాం. ఇద్దరుంటే 30వేలు, ముగ్గురుంటే రూ.45 వేలు ఇస్తామన్నారు. రైతు ఆత్మహత్యలు నివారణకు ప్రతి ఏటా రూ.20వేలు ఆర్థిక సాయం చేసి ఆదుకుంటామన్నారు. ప్రతి ఇంటింకి ఏడాదికి 3 గ్యాస్ సిలిండర్లు ఉచితంగా ఇస్తామని, 18 నుంచి 59 ఏళ్ల మహిళలకు ప్రతి నెల రూ.15 వందల చొప్పున, ఏడాదికి రూ.18వేలు, ఐదేళ్లలో రూ.90 వేలు మీకు అందించే బాధ్యత మన ప్రభుత్వం తీసుకుంటుందన్నారు. మహిళలు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ హక్కు కల్పిస్తామన్నారు.

**డిక్లరేషన్‌తో బీసీల ప్రాభవం**

26వేల మంది బీసీలపై అక్రమ కేసులు, 300మంది బీసీలను పొట్టనబెట్టుకోవడం తప్ప.. ఐదేళ్లలో బీసీలకు వైసీపీ చేసిందేమిటని ప్రశ్నించారు? చంద్రయ్య, జాలయ్య, అమర్‌నాథ్‌గౌడ్‌లాంటి వారిని చంపేశారు. బీసీ సబ్‌ప్లాన్ నిధులు రూ.75వేల కోట్లను దారిమళ్లించారన్నారు. వెనుకబడిన వర్గాల సముద్ధరణకు టీడీపీ-జనసేన బీసీ డిక్లరేషన్ ప్రకటించిందన్నారు. 50 ఏళ్లు నిండిన బీసీలకు నెలకు 4వేల పెన్షన్ ఇస్తామని, బీసీలకు ప్రత్యేక రక్షణ చట్టం తీసుకొస్తామని, బీసీలకు ఐదేళ్లలో లక్షా 50వేల కోట్లు ఖర్చు చేస్తామన్నారు. స్థానిక సంస్థల్లో వైసీపీ సర్కారు కోతపెట్టిన పదిశాతం రిజర్వేషన్లు పునరుద్ధరిస్తామన్నారు. బీసీ సాధికారత కోసం రూ.పదివేల కోట్లు ఖర్చుచేస్తామని, ఆదరణ కింద రూ.5వేల కోట్లు పనిముట్ల కోసం ఖర్చుపెడతామన్నారు. చంద్రన్న బీమా కింద రూ.10 లక్షలు, పెళ్లి కానుక కింద బీసీలకు రూ.లక్ష అందిస్తామని, బీసీలకు పర్మినెంట్ క్యాస్ట్ సర్టిఫికెట్లు, పెండింగ్‌లో ఉన్న బీసీ భవనాల నిర్మాణం పూర్తి చేస్తామన్నారు. అన్న ఎన్టీఆర్‌ను ఎమ్మెల్యేగా చేసి, ముఖ్యమంత్రిని చేసిన జిల్లా అనంతపురం. మామయ్య హరికృష్ణను, మీ అందరి బాలయ్య, నాకు ముద్దుల మామయ్య బాలకృష్ణను రెండుసార్లు గెలిపించారని గుర్తు చేశారు. అందుకే డబుల్ ప్రేమతో ఐదేళ్లలో అనంతను టీడీపీ ఎంతో అభివృద్ధి చేసిందన్నారు.



## అక్కడ కిమ్! ఇక్కడ జిమ్!!

ఉరవకొండ (చైతన్యరథం): వైసీపీ నేత జగన్‌ను ఉత్తర కొరియా నియంత కిమ్‌తో పోలుస్తూ.. యువనేత నారా లోకేష్ వ్యంగ్యాస్త్రాలు సంధించారు. ఉత్తర కొరియాకు ఓ నియంతున్నాడు. పేరు కిమ్. ఆంధ్రలోనూ ఓ నియంతున్నాడు. పేరు జిమ్. ఆకారాలు వేరేమోగానీ, ఆలోచనలు, దుర్మార్గాలూ సేమ్ టు సేమ్ -అని యువనేత లోకేష్ చమత్కరించారు. ఉత్తరకొరియాలో కిమ్‌కు 17 ప్యాలెస్‌లుంటే, ఇక్కడ జగన్‌కు 6 ప్యాలెస్‌లున్నాయన్నారు. కిమ్.. తన సొంత బాబాయిని లేపేశాడు. సొంత అన్ననీ లేపేశాడు. ఆంధ్రా జిమ్ జగన్ కూడా అంతే. సొంత బాబాయిని లేపేశాడు. సొంత తల్లి, చెల్లినీ మెడపట్టుకుని బయటకు గెంటేశాడు. కిమ్ వీడియో గేమ్‌లు ఆడతాడు. జగన్ పబ్‌జీ ఆడతాడు. కిమ్ దొంగ నోట్లు, మాదకద్రవ్యాలతో దోచుకుంటాడు. జగన్ దొంగనోట్లు, డ్రగ్స్, నాసిరకం మందు విక్రయాలతో దోచుకుంటాడు. నార్త్ కొరియాలో కిమ్ 340మందిని చంపేశాడు. ఆంధ్రా జిమ్ వేలాదిమందిని జైళ్లలో కుక్కాడు. ఆంధ్రా కిమ్ ఎస్సీ, ఎస్టీలను ఊచకోత కోశాడు. అనేకమందిని పొట్టనబెట్టుకున్నాడు. దళిత డాక్టర్ సుధాకర్‌ను హింసించి ఎలా చనిపోయేలా చేశాడో చూశాం. హామీ నిలబెట్టుకోవాలని డిమాండ్ చేసిన అంగన్‌వాడీలను కొట్టి జైలుకు పంపడం జగన్‌కే చెల్లిందని దుయ్యబట్టారు. నార్త్ కొరియాలో కిమ్ తనను ప్రశ్నిస్తే సంక్షేమ పథకాలు కోసేస్తాడు. ఏపీ జిమ్ కూడా అంతే. సోషల్ మీడియాలో పోస్ట్ పెట్టినా జైలుకు పంపిస్తాడు ఆంధ్రా జిమ్ అన్నారు. నాపై 22 కేసులు పెట్టారు. ఈ జిమ్ ఎవరో అర్థమైందా రాజా.. జగన్! అని లోకేష్ ఎద్దేవా చేశారు.

## కేశవ్.. టైగర్ లెక్క



ఉరవకొండ (చైతన్యరథం) గత ఎన్నికల్లో పాలిచ్చే టీడీపీని కాదనుకొని, తన్నే దున్నపోతు వైసీపీ గెలిపించారని యువనేత లోకేష్ ప్రేమగా తూలనాడారు. అసెంబ్లీ టైగర్ కేశవ్ మూడు తరాలకు వారధి అన్నారు. ఎన్టీఆర్ దగ్గర శిక్షణ తీసుకున్నారు, చంద్రబాబు నాయకత్వంలో పనిచేశారు, అన్నగా నిలబడి నాతో పరిగెత్తుతున్నారు. కేశవ్ నాయకత్వంలోనే నియోజకవర్గం అభివృద్ధి చెందిందని వ్యాఖ్యానించారు. తెలుగుదేశం ప్రభుత్వం ఐదేళ్లలో ఉరవకొండను ఎంతో అభివృద్ధి చేసిందన్నారు. రూ.890 కోట్ల రూపాయలతో మెగా డ్రిప్ ప్రాజెక్టు ఉరవకొండకు తీసుకువచ్చిన వ్యక్తి కేశవన్న. అలాంటి డ్రిప్ కార్యక్రమంలో పదిశాతం పనులు కూడా జగన్ రెడ్డి చేయలేకపోయారని విమర్శించారు. కేశవన్న ఆసుపత్రులు కట్టించారు. వందల కి.మీ రోడ్లు వేశారు. నేను మంత్రిగా ఉన్నప్పుడు తాగునీటి పథకం శాంక్షన్ చేయించారు. సాగునీటి పనులు చేయించారు. 3వేల మందికి ఇళ్ల పట్టాలు ఇప్పించారు. ఎన్టీఆర్ గృహ పథకంకింద రాష్ట్రంలో ఏ నియోజకవర్గానికీ కేటాయించని విధంగా 18వేల ఇళ్లు ఒక్క ఉరవకొండకు తీసుకువచ్చిన ఘనత కేశవన్నదని గుర్తు చేశారు. వైసీపీ ఎమ్మెల్యే విశ్వేశ్వరరెడ్డి నియోజకవర్గానికి చేసింది ఏమీ లేదని దుయ్యబడుతూ, జగన్‌రెడ్డి ఇచ్చిన హామీలు నిలబెట్టుకోవాలని ఏనాడూ అడగలేదని విమర్శించారు. విశ్వేశ్వర రెడ్డి, ఆయన కొడుకూ కలిసి నియోజకవర్గాన్ని దోచేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. హంద్రీనీవా 36 ప్యాకేజీ పనులు, డ్రిప్ ఇరిగేషన్ పథకం పూర్తిచేస్తానని హామీ ఇచ్చిన జగన్, ఆ హామీ నిలబెట్టుకోలేదన్నారు. ఆరు నెలల్లో ప్రతి చెరువుకు నీరు ఇస్తానని చెప్పి మాటతప్పారు. హంద్రీ-నీవా కెనాల్ పనులపైనా మాటతప్పారని, 80వేల ఎకరాలకు సాగునీరు అందిస్తానని హామీ ఇచ్చి.. 8 ఎకరాలకూ ఇవ్వలేకపోయిన అసమర్థుడు జగన్ అని దుయ్యబట్టారు. రెండు నెలల్లో టీడీపీ-జనసేన ప్రభుత్వం ఏర్పడబోతోందని, 1994 చరిత్ర పునరావృతం అవుతుందని, అందుకు కేశవ్ అన్నను భారీ మెజార్టీతో గెలిపించాలని లోకేష్ పిలుపునిచ్చారు. కేశవ్‌ను గెలిపిస్తే అన్ని చెరువులకు నీరొస్తుందని, మెగా డ్రిప్ ద్వారా సాగునీరు అందుతుందని, ప్రతి ఇంటికి కుళాయి ద్వారా తాగునీరు అందిస్తామని, చేనేతలను ఆదుకునే బాధ్యత, కొత్తపల్లి లిఫ్ట్ ఇరిగేషన్ పూర్తిచేసే బాధ్యత తీసుకుంటామన్నారు.

చైతన్యరథం

# రాయదుర్గానికి గత వైభవం

- అభివృద్ధి సాధించి చూపించే పూచీ నాదీ
- కాల్వను గెలిపించుకునే బాధ్యత మీది
- మన లక్ష్యం హలో ఏపీ... బైబై వైసీపీ
- రాయదుర్గం శంఖారావంలో లోకేష్ పిలుపు



రాయదుర్గం (చైతన్యరథం): తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో ఎంతో అభివృద్ధి సాధించిన రాయదుర్గం నియోజకవర్గం.. వైసీపీ హయాంలో తిరోగమన దిశలో సాగిందని తెలుగుదేశం పార్టీ జాతీయ కార్యదర్శి, యువనేత నారా లోకేష్ విమర్శలు గుప్పించారు. తెలుగుదేశం -జనసేన ఉమ్మడి అభ్యర్థి కాల్వ శ్రీనివాసులును గెలిపించి అసెంబ్లీకి పంపించే బాధ్యత నియోజకవర్గ ప్రజలు తీసుకుంటే.. రాయదుర్గాన్ని అభివృద్ధి బాటలో నడిపి పూర్వ వైభవాన్ని తీసుకొచ్చే పూచీ కొత్త ప్రభుత్వం తరఫున నేను తీసుకుంటానని హామీ ఇచ్చారు. ఆదివారం రాయదుర్గం శంఖారావం సభలో టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ ప్రసంగం చైతన్యం రేకెత్తించేలా సాగింది. పార్టీ శ్రేణులను, ప్రజలను ఉత్సాహపరుస్తూ.. 'ఉమ్మడి అనంతపురం జిల్లా చిందేసింది', 'దేశం మొత్తం కనబడే కియా కార్ మేడ్ ఇన్ అనంతపురమని మనం గర్వంగా చెప్పుకుంటున్నాం', రాయదుర్గం కోట పౌరుషాలకు ప్రతీక. ఇక్కడి ప్రజలూ అలాంటి పౌరుషాలకు ప్రతీకలే', 'ఇక్కడి పట్టుచీరలు, జీన్స్ దేశం మొత్తమ్మీద ఫేమస్, అనంత ప్రజల్లాగ' అంటూ ఆసక్తిదాయక వ్యాఖ్యలతో లోకేష్ ప్రసంగం సాగింది. 2014 -19 వరకు కాల్వ శ్రీనివాసులు నాయకత్వంలో కుప్పం కూడా తీసుకెళ్లని నిధులు 3,291 కోట్లు తెచ్చి నియోజకవర్గాన్ని అభివృద్ధి చేశారన్నారు. నేను నిర్వహించిన శాఖ నుంచే ఎక్కువ శాతం నిధులు తెచ్చుకున్నారని, కాల్వకు నాయకత్వమిస్తే.. నియోజకవర్గ అభివృద్ధికి ఢోకాలేదని భరోసానిచ్చారు. గత తెదేపా ప్రభుత్వ హయాంలో సీసీరోడ్లు, బీటీ రోడ్ల, అంగన్వాడీ భవనాలు నిర్మించాం. ఇండోర్ స్టేడియం నిర్మించాం. రూ.44 కోట్లుతో డ్రిప్ ఇరిగేషన్ సౌకర్యం కల్పించాం. రూ.150 కోట్లు ఖర్చుతో టిడ్కో ఇళ్ల నిర్మాణం చేపట్టామని యువనేత గుర్తు చేశారు. ప్రస్తుత ఎమ్మెల్యే గురించి ఆ పార్టీ అధినేతే తేల్చి చెప్పేశాడని, జగనే అవినీతి పరుడైతే... ఆయనతో అవినీతిలో పోటీపడిన వ్యక్తి అని ఎద్దేవా చేశారు. పాపాల పెద్దిరెడ్డి జగన్‌ను కలిసి మనకంటే ఎక్కువ దోచేస్తున్నాడని రిపోర్టు ఇవ్వడంతో -ఇక్కడి ఎమ్మెల్యేను బయటకు పంపారని ఎద్దేవా చేశారు. ఈ సందర్భంగా జగన్‌కు సవాల్ విసురుతూ -టైం, డేట్ ఫిక్స్ చేయండి. రాయదుర్గం అభివృద్ధిపై కాల్వ శ్రీనివాసులు వస్తారు. మీరు ఎవరినైనా పంపండి. చర్చకు సిద్ధమంటూ సవాల్ చేశారు. టీడీపీ, జనసేన బలపరిచిన కాల్వ శ్రీనివాసులును అసెంబ్లీకి పంపితే, ఇచ్చిన హామీలన్నీ నెరవేర్చుతామని యువనేత హామీ ఇచ్చారు. రాయదుర్గంలో బీసీ బాలికల ఆశ్రమం, జూనియర్ కళాశాలకు శాశ్వత భవనాలు కడతామన్నారు. అవసరమైన మేరకు డ్రిప్‌ను అందిస్తామని, భైరవాని తిప్పను పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. ప్రతిగడపకు ఉచితంగా తాగునీటిని కుళాయి ద్వారా అందిస్తామన్నారు. ఇక్కడ అనేకమంది టైలర్స్, జీన్స్ కార్మికులున్నారు. వారి సమస్యలు చెప్పారు. వాటిని పరిష్కరించి ఆదుకుంటామని హామీ ఇచ్చారు. టీడీపీ బలం కార్యకర్తలే. నాయకులు పార్టీ వీడినా నమ్ముకున్న సిద్ధాంతం కోసం కార్యకర్తలు నిలబడ్డారని ప్రశంసించారు. రా కదలిరా అంటే పరిగెత్తుకొచ్చే అచెంచల ప్రేమ, విశ్వాసం తెదేపా కార్యకర్తల సొంతమని కితాబిచ్చారు. నాకు అక్కా చెల్లెళ్లు, అన్నాతమ్ముళ్లు లేరు. ఎన్టీఆర్ ఇచ్చిన 60 లక్షలమంది కార్యకర్తలే నా కుటుంబ సభ్యులు. కార్యకర్తలను గుండెల్లో పెట్టుకుంటానంటూ భావోద్వేగంతో పలికారు. గత ఐదేళ్లలో మనపై అనేక కేసులు పెట్టి ఇబ్బంది పెటారని, చట్టాన్ని ఉల్లంఘించిన అధికారులు ఎవరైనా జ్యుడిషియల్ విచారణ వేస్తాం, తప్పకుండా శిక్షిస్తామని హెచ్చరిక చేశారు. ఎన్టీఆర్ దేవుడు, చంద్రబాబు రాముడు, వైసీపీ గూండాలను ఈ లోకేష్ మూర్ఖుడు. మన వాళ్లను ఇబ్బంది పెట్టిన వారి పేర్లు ఎర్రబుక్‌లో ఉన్నాయి. ఎవ్వరూ తప్పించుకోలేరు అని హెచ్చరించారు. 53 రోజులు చంద్రబాబును జైల్లో పెట్టారు. పులిలా చంద్రబాబు బయటకు వచ్చారు. చిల్లర కేసులకు మేం భయపడేది లేదని హెచ్చరించారు. ఎవరిపై ఎక్కువ కేసులు ఉన్నాయో వారికి నామినేటెడ్ పోస్టు ఇచ్చే బాధ్యతనాదని ఉత్సాహపర్చారు. చంద్రబాబు అరెస్టు సమయంలో పవన్ కళ్యాణ్ ఫోన్ చేసి అన్నగా అండగా నిలబడతానని చెప్పారు. ఏపీకి రావాలని విమానాన్ని బుక్ చేసుకుంటే దాన్ని ప్రత్యర్థులు రద్దు చేయించారు. రాష్ట్రంలోని రానివ్వకుండా సరిహద్దుల్లో నిలిపేశారు. ఆనాడే సైకో ప్రభుత్వాన్ని ఇంటికి పంపాలని పవన్ నిర్ణయం తీసుకున్నారని లోకేష్ వివరించారు. పసుపు సైన్యం, జనసైనికులు జాగ్రత్తగా ఉండాలని, ఇరుపక్షాల మైత్రిని చెడగొట్టేందుకు వైసీపీ పేటీయం బ్యాచ్ పోస్టులు పెడుతుందని, వాటిని సంఘటితంగా తిప్పికొట్టాలని లోకేష్ పిలుపునిచ్చారు. మూడు పార్టీల కార్యకర్తలు అన్నదమ్ముల్లా పని చేసి ప్రజా ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసుకోవాలన్నారు. మన లక్ష్యం ఒక్కటే. హలో ఏపీ. బైబై వైసీపీ అని పిలుపునిచ్చారు.

కార్యకర్తల కోసం సంక్షేమ విభాగం ఏర్పాటుచేసి చనిపోయివారి కుటుంబాలకు రూ.2లక్షలు సాయం అందిస్తున్నామని, ఇప్పటివరకు రూ.100 కోట్లు ఖర్చు చేశామన్నారు. పిల్లలను చదివించలేకపోతే వారి బాధ్యత కూడా నా తల్లి భువనేశ్వరమ్మ తీసుకుంది. కార్యకర్తలకు అన్ని విధాల అండగా ఉంటామని లోకేష్ హామీ ఇచ్చారు. 2019 తర్వాత మనపై అనేక అక్రమ కేసులు నమోదు చేశారు. నాపై 22 కేసులు నమోదు చేశారు. ఎవరిపై ఎక్కువ కేసులు ఉన్నాయో వారికి అంత పెద్ద నామినేటెడ్ పదవి ఇస్తానని చమత్కారంగా చెప్పారు. బాబు సూపర్-6 హామీలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి. ఇచ్చిన ప్రతి హామీని నిలబెట్టుకునే ప్రభుత్వం టీడీపీ-జనసేన ప్రభుత్వం. పార్టీ కార్యక్రమాలను ప్రజల్లోకి బాగా తీసుకెళ్లిన వారికి ఉత్తమ కార్యకర్త అవార్డు ఇచ్చాం. భవిష్యత్‌లో బాగా పనిచేసిన వారికి నామినేటెడ్ పదవులిస్తాం. బీజేపీ నాయకులను కూడా కలుపుకుని రాబోయే ఎన్నికల్లో విజయదుంధుభి మోగించాలని యువనేత నారా లోకేష్ పిలుపునిచ్చారు.

# 'సిద్ధం' సభ కోసం వైసీపీ అరాచకం

- తొక్కిసలాటలో ఒకరి మృతి
- పలువురికి గాయాలు
- బస్సుల్లేక అవస్థలు పడ్డ ప్రయాణీకులు
- కవరేజీకి రావద్దంటూ మీడియాకు నోటీసులు
- సభకు రాలేదని వైసీపీ నేతల దాడులు

అమరావతి, చైతన్యరథం: 'సిద్ధం' సభలకు జనాల్ని బలవంతంగా తరలిస్తున్న వైసీపీ నాయకత్వం ఆ సభలను ఏదో విధంగా సక్సెస్ చేయాలని చేయరాని అరాచకమంతా చేస్తున్నారు. సభలకు రానని చెప్పిన ప్రజలపై దాడులు కూడా చేస్తున్నారు. మరోవైపు సభ నిర్వహణ సరిగ్గా చేయడకపోవడంతో తొక్కిసలాట జరిగి ఒకరు మృతి చెందగా, పలువురు గాయాల పాలయ్యారు. అంతకు ముందు అద్దంకి మండలం గోపాలపురం వద్ద జరిగిన యాక్సిడెంట్‌లో సిద్ధం సభకు వస్తున్న ఒక వ్యక్తి మృతి చెందాడు. బస్సు కింద పడి చనిపోయిన వ్యక్తిగా నర్సారావుపేటకు చెందిన బాల దుర్గగా గుర్తించారు. మరోవైపు రాష్ట్రంలో సీఎం జగన్ సభ ఎక్కడ జరిగినా ప్రయాణికులకు ఇబ్బందులు తప్పడం లేదు. బాపట్ల జిల్లా మేదరమెట్లలో శనివారం వైకాపా ఆధ్వర్యంలో నిర్వహించిన 'సిద్ధం' సభకు రాష్ట్రవ్యాప్తంగా సుమారు 3500 ఆర్టీసీ బస్సులను ఆ సంస్థ కేటాయించింది. వైకాపా కార్యకర్తల తరలింపునకు ఉత్తరాంధ్ర, రాయలసీమ జిల్లాల నుంచీ బస్సులను ఏర్పాటు చేశారు. దీంతో సాధారణ ప్రయాణికులు అవస్థలు పడ్డారు. బాపట్ల, చీరాల, మార్కాపురం, గుంటూరు, ఒంగోలు, నెల్లూరు బస్టాండ్లలో పడిగాపులు కాస్తున్నారు. బస్సులు అందుబాటులో లేకపోవడంపై ఆర్టీసీ అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. అక్కడెక్కడో సభ జరిగితే తమకు ఇబ్బందులేంటని నిలదీశారు. నెల్లూరు జిల్లా నుంచి 332, పల్నాడు నుంచి 300, గుంటూరు నుంచి 225 బస్సులను 'సిద్ధం' సభకు తరలించారు. చీరాల డిపోలో మొత్తం 96 బస్సులు ఉండగా వాటిలో 80 వరకు సభకు కేటాయించారు. దీంతో చీరాల నుంచి గుంటూరు, ఒంగోలు వెళ్లే ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. మార్కాపురం నుంచి 70 బస్సులు వెళ్లాయి. మరోవైపు సభకు వెళ్లే మార్గాల్లో వాహనాలను పోలీసులు నిలిపి వేశారు.

## సభ కవరేజీకి రావద్దంటూ మీడియా సిబ్బందికి నోటీసులు

మేదరమెట్లలో శనివారం వైకాపా నిర్వహించిన 'సిద్ధం' సభ కవరేజీకి వెళ్లొద్దంటూ పలువురు మీడియా సిబ్బందికి బాపట్ల జిల్లా ఎస్పీ కార్యాలయం నుంచి నోటీసులు జారీ అయ్యాయి. వాటిని తీసుకోవాలంటూ మీడియా ప్రతినిధులకు స్థానిక పోలీసులు ఫోన్లు చేశారు. ఎస్పీ కార్యాలయం నుంచి సెక్షన్ 149 నోటీసులు వచ్చాయని వారు చెప్పారు. సభ కవరేజీకి వెళ్తే చట్టపరంగా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. మీడియా సిబ్బందితో పాటు యూటీఎఫ్ నేతలు, తెదేపా నేతలు, కార్యకర్తలకూ జారీ చేశారు. కవరేజీకి వెళ్లొద్దంటూ నోటీసులు ఇవ్వడంపై మీడియా ప్రతినిధులు విస్మయం వ్యక్తం చేశారు.


బస్సులు లేక ప్రయాణికుల పడిగాపులు

## సభకు రాలేదని దాడులు

బాపట్ల జిల్లా జె.పంగులూరు మండలం రామకూరులో సిద్ధం సభకు రాలేదని ధనచక్రవర్తి అనే వ్యక్తిపై వైసీపీ నేతల దాడి చేశారు. సిద్ధం సభకు రావాలన్న వైసీపీ నేతలు ఆంజనేయులు, రామాంజనేయులు ఆర్డర్ వేశారు. మిర్చి కోతల వల్ల సిద్ధం సభకు రాలేనని ధనచక్రవర్తి చెప్పారు. పిలిచినా రావా అంటూ కర్రలు, రాడ్లతో వైసీపీ నేతలు దాడి చేశారు. ధనచక్రవర్తికి తీవ్రగాయాలు కావడంతో అద్దంకి ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు.

# చేయాల్సింది చాలావుంది

- అభివృద్ధి బాధ్యత నాకు వదిలేయండి
- పరిశ్రమలు సాధించి యువతకు ఉపాధి
- వైఫల్య పాలనపై వైసీపీ ఏంచెప్తుంది?
- ఒక్క హామీనీ నెరవేర్చలేకపోయారు..
- తెదేపా పాలనలోనే అభివృద్ధి అంతా..
- కళ్యాణదుర్గంపై యువనేత లోకేష్

కల్యాణదుర్గం (చైతన్యరథం): కల్యాణదుర్గం నియోజకవర్గం గురించి ఎంత చెప్పినా తక్కువే. తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో రూ.1200కోట్లు ఖర్చుపెట్టి అభివృద్ధి చేశాం. హనుమంతరాయ చౌదరి నేతృత్వంలో పెద్దఎత్తున అభివృద్ధి కార్యక్రమాలు జరిగాయి. వైసీపీ అధికారంలోకి వచ్చిన ఐదేళ్లలో కల్యాణదుర్గం విధ్వంసానికి గురైందని తెలుగుదేశం యువనేత నారా లోకేష్ అన్నారు. ఆదివారం నిర్వహించిన శంఖారావంలో నారా లోకేష్ మాట్లాడుతూ -కల్యాణదుర్గం సెగ్మెంట్‌కు తెదేపా హయాంలో జరిగిన అభివృద్ధిని వివరించారు. సీసీ రోడ్లు, బీటీ రోడ్లు వేశాం. పంచాయతీ, అంగన్‌వాడీ భవనాలు నిర్మించాం. సాగు, తాగునీటి ప్రాజెక్టులు చేపట్టాం. జీడిపల్లి-భైరవానితిప్ప ప్రాజెక్టు బ్రాంచ్ కెనాల్ పనులు ప్రారంభించాం. కల్యాణదుర్గం కోసం 50 పడకల ఆసుపత్రిని మంజూరు చేశాం. కల్యాణదుర్గం రోడ్డును పూర్తిచేసింది తెలుగుదేశం ప్రభుత్వమే అన్నారు. అలాగే, మార్కెట్ యార్డ్ నిర్మించామని, స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్ నిర్మించామని, డిగ్రీ కాలేజీనీ తీసుకొచ్చిన ఘనత తెలుగుదేశం పార్టీదే అన్నారు. విద్యుత్ రంగం గురించి మాట్లాడుతూ -రైతులు ఆలోచించాలి. మీరు ఒక్క చిటికె వేస్తే ట్రాన్స్‌ఫార్మర్లు వెతుక్కుంటూ వచ్చేవి. 700 ట్రాన్స్‌ఫార్మర్లు తీసుకువచ్చిన ఘనత తెలుగుదేశం పార్టీది అన్నారు. గత ఎన్నికల్లో తన్నే దున్నపోతు ప్రభుత్వం వచ్చిందని, ఇక్కడ వైకాపా ఎమ్మెల్యే ఉషశ్రీ చరణ్ ఏమైనా అభివృద్ధి సాధించారా? అని నిలదీశారు. పెద్దఎత్తున అవినీతికి పాల్పడ్డారని, చెరువులను కబ్జా చేశారని దుయ్యబట్టారు. '250 ఎకరాల్లో రిసార్ట్ కట్టారు. తెల్లకలర్ బంగ్లా కనిపిస్తోంది. ఆ బంగ్లా ఆ తల్లిది. మీ డబ్బు పెట్టి ఎలాంటి ఇల్లు కట్టుకుందో చూడండి' అంటూ వైసీపీ ఎమ్మెల్యేపై తీవ్ర స్వరంతో ధ్వజమెత్తారు.



సెంటు స్థలాల పేరుతో అవినీతికి పాల్పడారని, ఆమె కుటుంబ సభ్యులు కర్ణాటక మద్యం అమ్ముతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆ తల్లి ఇక్కడ చెత్త అని తేల్చి పెనుకొండ పంపించారు వైసీపీ పెద్దలు. మన ఇంట్లో చెత్త వేరే చోట బంగారమవుతుందా? అని లోకేష్ ఎద్దేవా చేశారు. ఎంపీ తలారి రంగయ్య ఏనాడైనా రాష్ట్రం గురించి పార్లమెంట్‌లో మాట్లాడారా? అని నిలదీశారు. జిల్లా పరువు తీసేసిన ఎంపీ ఎవరూ? అంటే తలారి రంగయ్యనే చెప్పాలని, పార్లమెంట్‌లో ఒక్క మాటా మాట్లాడని వ్యక్తి.. కల్యాణదుర్గంలో ఒక్క ఓటైనా ఎలా అడుగుతారని ప్రశ్నించారు. జగన్ ఇచ్చిన హామీలపై నిలదీయాలని అడుగుతున్నా అంటూనే, ఎంపీగా పనికిరాని వ్యక్తి ఎమ్మెల్యేగా పనికివస్తాడా? ఇక్కడ ఎమ్మెల్యే వేరేచోట మంచివారు అవుతారా? అని లోకేష్ నిప్పులు చెరిగారు. టీడీపీ-జనసేన అభ్యర్థిని గెలిపిస్తే టమోట రైతులను ఆదుకుంటామని, జీడిపల్లి-బీటీపీ ప్రాజెక్టు బ్రాంచ్ కెనాల్ పనులు పూర్తిచేస్తామని హామీ ఇచ్చారు. నియోజకవర్గానికి పరిశ్రమలు తీసుకువచ్చి స్థానిక యువతకు ఉద్యోగావకాశాలు కల్పిస్తామన్నారు. జీడిపల్లి కెనాల్ నుంచి 114 చెరువులకు మొదటి రెండేళ్లలో నీరు అందిస్తామని, అంబేద్కర్ భవన్ నిర్మిస్తామన్నారు. భైరవానితిప్ప కెనాల్‌కు భూములిచ్చిన వారికి తగిన న్యాయం చేస్తామని, ప్రాజెక్టును కూడా యుద్ధప్రాతిపదికన పూర్తిచేస్తామని హామీ ఇచ్చారు. 2019 తర్వాత మన కార్యకర్తలపై అనేక కేసులు పెట్టారు. ఇక్కడ మన కార్యకర్తలను పోలీసులు చితకబాదే సమయంలో రికార్డ్ చేసి ఎమ్మెల్యేకు పంపిస్తే.. ఆమె నవ్వుకునే వారట? రెండు నెలలు ఓపిక పడితే వడ్డీతో సహా చెల్లిస్తామని హెచ్చరించారు. టీడీపీ -జనసేన- బీజెపీ కార్యకర్తలు కలసికట్టుగా పనిచేసి రాబోయే ఎన్నికల్లో విజయదుందుభి మోగించాలని లోకేష్ పిలుపునిచ్చారు.











# రాయదుర్గంలో రణ నినాదం












# ఉరవకొండలో ఉరిమిన ఉత్సాహం























చైతన్యరథం

# బీజేపీ-టీడీపీ-జనసేన పొత్తు రాష్ట్రానికి మేలు కలయిక : పయ్యావుల కేశవ్



లత్తవరం, చైతన్యరథం: ఆంధ్రప్రదేశ్ ప్రజల గుండెచప్పుడు ఢిల్లీ పెద్దలు తెలుసుకోవడం వల్లే శనివారం పొత్తు ప్రకటన చేశారని, ఇది దేశంలోనే కీలక పరిణామం కానుందని టీడీపీ ఎమ్మెల్యే, ప్రజాపద్దుల కమిటీ ఛైర్మన్ పయ్యావుల కేశవ్ పేర్కొన్నారు. బిజెపి-టిడిపి-జనసేన పొత్తు రాష్ట్రానికి మేలు కలయిక కాబోతోందన్నారు. ఈ కలయిక దేశానికి శుభసూచకమని ఆర్నబ్ గోస్వామి అనే జర్నలిస్టు తమ చానల్‌లో చెప్పారన్నారు. ఆదివారం ఉరవకొండ నియోజకవర్గం లత్తవరంలో నారా లోకేష్ నిర్వహించిన శంఖారావం సభలో కేశవ్ మాట్లాడుతూ అభివృద్ధితో ఆదాయాన్ని సృష్టించి పేదలకు పంచడం చంద్రబాబునాయుడు సిద్ధాంతమన్నారు. చేతగాని సిఎం జగన్ అప్పులు తెచ్చి పంచడంతో రాష్ట్రం ఆర్థికంగా కుప్పకూలే పరిస్థితి ఏర్పడిందన్నారు. పోలీసులకు లీవ్ ఎన్ క్యాష్ మెంట్ కూడా చెల్లించలేని దుస్థితిలో దివాలాకోరు ప్రభుత్వం ఉందన్నారు. చంద్రబాబు హయాంలో అన్నివర్గాల ఉద్యోగులకు జీత, భత్యాలు పెరిగితే, జగన్ వచ్చాక తగ్గించారని తెలిపారు. ఎన్నికలు ఎప్పుడు వచ్చిన అరాచక ప్రభుత్వాన్ని బంగాళాఖాతంలో కలిపేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారన్నారు. 1994నాటి ఫలితాలు 2024లో పునరావృతం కాబోతున్నాయని, మూడు పార్టీల కూటమి విజయదుందుభి మోగించబోతోందన్నారు. జలదీక్ష చేసి మూడునెలల్లో నీరిస్తామన్న జగన్.. అయిదేళ్లయినా 3ఎకరాలకు నీరివ్వలేదు, 3తట్టల మట్టితీయలేదన్నారు. అధికారంలోకి వచ్చాక జలదీక్ష మాని ధనదీక్షలో పడిపోయారు, దోచుకోవడమే పనిగా పెట్టుకున్నారన్నారు. 60రూపాయల క్వార్టర్ 180 రూపాయలు అయింది, 120 రూపాయలు నేరుగా తాడేపల్లి ప్యాలెస్‌కు వెళ్తోందన్నారు. రాష్ట్రంలో జగన్‌ను ఓడించేందుకు ఆత్మహత్యలు చేసుకున్న రైతులు, నిరుద్యోగులు, చేనేతలు సిద్ధంగా ఉన్నారన్నారు. జగన్ పాలనలో దగాపడ్డ దళితులు, బిసిలు ఆయనను ఓడించడానికి సిద్ధంగా ఉన్నారన్నారు. రాష్ట్రంలో ఎన్నికలు ఎప్పుడొచ్చినా జగన్‌కు ఓడించడానికి తల్లి,చెల్లితోపాటు 5కోట్ల ప్రజలు రెడీగా ఉన్నారని చెప్పారు. పార్టీలో పాతతరం, కొత్తతరం నేతలను కలుపుకొని వెళ్తా సరికొత్త పంథాలో యువనేత లోకేష్ ముందుకెళ్తున్నారన్నారు. కార్యకర్తల మనోభావాలను తెలుసుకునేందుకు యువనేత లోకేష్ శంఖారావం చేపట్టారన్నారు. గెలిచినా, ఓడినా 20ఏళ్లుగా ఉరవకొండ ప్రజలతో తన అనుబంధం కొనసాగుతూనే ఉందన్నారు. గెలుపు పిలుపు వినబడుతోందని, అలసత్వాన్ని వీడి కార్యకర్తలంతా పనిచేయాల్సిన తరుణం ఆసన్నమైందన్నారు. ఏ సర్వే చూసినా ఉరవకొండ నియోజకవర్గంలో స్పష్టమైన ఆధిక్యత కన్పిస్తోందని, అప్రమత్తంగా ఉండి పార్టీ విజయానికి కృషిచేయాలన్నారు. మనది పసుపైక కుటుంమని, చిన్నచిన్నపొరపొచ్చాలు పక్కనబెట్టి పార్టీ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని పయ్యావుల కేశవ్ పిలుపునిచ్చారు.

## జగన్ పులివెందులలలో కూడా గెలవడు

**- ఉరవరకొండ జనసేన సమన్వయకర్త గౌతమ్**



లత్తవరం, చైతన్యరథం: జగన్ అరాచకాన్ని అంతం చేయడానికే చంద్రబాబు-పవన్ కళ్యాణ్ కలసి పనిచేస్తున్నారని ఉరవకొండ జనసేన పార్టీ సమన్వయకర్త గౌతమ్ అన్నారు. ఆదివారం ఇక్కడ జరిగిన శంఖారావం సభలో ఆయన ప్రసంగిస్తూ వైసిపి అధికారంలోకి వచ్చాక అడ్డగోలు దోపిడీ తప్ప అభివృద్ధి లేదన్నారు. తల్లి,చెల్లిని తరిమేసిన జగన్‌కు పవనన్న వ్యక్తిగతంగా విమర్శించే అర్హత లేదన్నారు. వైనాట్ 175 అంటున్న జగన్ పులివెందులలో కూడా గెలిచే పరిస్థితి లేదన్నారు. గత ప్రభుత్వ హయాంలో ఉరవకొండకు నిధులు తెచ్చి అభివృద్ధి చేసింది కేశవన్నే అన్నారు. ఉరవకొండలో కేశవన్న మరోసారి గెలిపించి మన ప్రాంత గళాన్ని విన్పించేందుకు ఇరుపార్టీల నేతలు కృషిచేయాలన్నారు. ఈసారి ఉరవకొండలో కేశవ్ ను అత్యధిక మెజారిటీతో గెలిపించి చరిత్రను తిరగరాస్తామని గౌతమ్ అన్నారు.

## కళ్యాణదుర్గం ఎమ్మెల్యే తిన్నదంతా కక్కించాలి:

**జనసేన సమన్వయకర్త బాల్యం రాజేష్**

కళ్యాణదర్గం,చైతన్యరథం: కళ్యాణదుర్గం నియోజకవర్గ ఎమ్మెల్యే, మంత్రి సహాజనవనరులు అడ్డగోలుగా దోచుకుని బెంగుళూరులో దాచుకున్నారని, రెడ్ బుక్ లో ఆమె పేరు రాసుకొని ఎన్నికల తర్వాత తిన్నది మొత్తం కక్కించాలని ఆ నియోజకవర్గం జనసేన సమన్వయకర్త బాల్యం రాజేష్ అన్నారు. ఆదివారం ఇక్కడ జరిగిన శంఖారావం సభలో ఆయన ప్రసంగిస్తూ కళ్యాణదుర్గం నియోజకవర్గంలో టిడిపి-జనసేన-బిజెపి కూటమి ఘన విజయం సాధిస్తుందన్నారు. చంద్రబాబు నేతృత్వంలో రాష్ట్రం మళ్లీ ప్రగతిపథంలో పయనించి అభివృద్ధి బాట పట్టాలని కోరుకుంటున్నానన్నారు.

## రాయదుర్గంలో అత్యధిక మెజార్టీతో గెలుస్తాం: కాల్వ శ్రీనివాసులు

రాయదుర్గం, చైతన్యరథం: ఈసారి ఎన్నికల్లో అత్యధిక మెజారిటీతో రాయదుర్గం కోటపై పసుపు జెండా ఎగరేస్తామని ఆ నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జ్, ఎమ్మెల్యే అభ్యర్థి కాల్వ శ్రీనివాసలు పేర్కొన్నారు. వెనుకబడిన రాయదుర్గం ప్రాంతానికి వెళ్లమని పదేళ్లక్రితం తనకు అధినేత చెప్పిన విషయాన్ని గుర్తు చేసుకున్నారు. ఆదివారం రాయదుర్గంలో నిర్వహించిన శంఖారావం సభలో కాల్వ శ్రీనివాసులు మాట్లాడుతూ ఇప్పటివరకు ఒక లెక్క, ఇప్పటినుంచి మరో లెక్క ఇప్పుడు మన నాయకుడు కొడుకొచ్చాడని అన్నారు.

లోకేష్ సహకారం వల్లే రాయదుర్గం నియోకవర్గంలో వందలాది కి.మీ.ల సిమెంటు రోడ్లను వేశామన్నారు. కళ్యాణదుర్గం, రాయదుర్గం నియోజకవర్గాల్లో సాగు,తాగునీరు అందించే భైరవానితిప్పను కృష్ణా జలాలతో కళకళలాడేలా చేయాలని భావించామన్నారు. మన ప్రభుత్వం రూ.965కోట్లు మంజూరుచేస్తే జగన్ వచ్చాక పట్టించుకోలేదన్నారు. గుంతకల్లు బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ నిర్మించుకోవాల్సి ఉందని, హెచ్ ఎల్సీ ని మరమ్మతులు చేయాల్సి ఉందన్నారు. నారా లోకేష్ నిర్వహిస్తున్న శంఖారావం సభలతో తాడేపల్లి ప్యాలెస్ పునాదులు కదులుతున్నాయన్నారు. యువగళంతో రాష్ట్రవ్యాప్తంగా 226రోజులు, 3132 కి.మీ.లు నడిచి ప్రజలకు, పార్టీ కేడర్‌కు యువనేత లోకేష్ భరోసా ఇచ్చారన్నారు. రాష్ట్రాన్ని అన్నిరంగాల్లో ముందుంచడానికి, తెలుగుదేశం పార్టీని మరో పాతికేళ్లు నడపడానికి యువనేత లోకేష్ సిద్ధంగా ఉన్నారని కాల్వ శ్రీనివాసులు అన్నారు.



## గెలిచి చంద్రబాబు, లోకేష్‌కు కానుకగా ఇస్తాం

*- అమిలినేని సురేంద్రబాబు*



కళ్యాణదుర్గం, చైతన్యరథం: అందరి సహకారంతో రాబోయే ఎన్నికల్లో ఘనవిజయం సాధించి చంద్రబాబు, లోకేష్‌కు కానుకగా ఇస్తామని టీడీపీ కళ్యాణదుర్గం ఎమ్మెల్యే అభ్యర్థి అమిలినేని సురేంద్రబాబు పేర్కొన్నారు. ఆదివారం జరిగిన శంఖారావం సభలో ఆయన మాట్లాడుతూ రాబోయే ఎన్నికల్లో ప్రజాప్రభుత్వం అధికారంలోకి వచ్చాక మా నియోజకవర్గ అభివృద్ధికి ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు. నియోజకవర్గంలో చాలా సమస్యలున్నాయని, భైరవానితిప్ప ప్రాజెక్టు మన ప్రభుత్వం వచ్చాక చేపట్టాల్సి ఉందన్నారు. రోడ్లు చాలా అధ్వాన్నంగా ఉన్నాయి, వాటిని కూడా బాగుచేయాల్సి ఉందన్నారు.

## రాష్ట్రాన్ని జగన్ 30 ఏళ్లు వెనక్కి నెట్టారు

***- జనసేన సమన్వయకర్త మంజునాథ్ గౌడ్***



రాయదుర్గం, చైతన్యరథం: సైకో సిఎం ఒక్క ఛాన్స్ పేరుతో లక్షల కోట్లు అప్పు చేసి, రాష్ట్రాన్ని జగన్ 30 ఏళ్లు వెనక్కి నెట్టారని రాయదుర్గం నియోజకవర్గ జనసేన సమన్వయకర్త మంజునాథ్‌గౌడ్ పేర్కొన్నారు. ఆదివారం ఇక్కడ నిర్వహించిన శంఖారావం సభలో ఆయన మాట్లాడుతూ పేద ప్రజలకు ఇళ్లస్థలాల పేరుతో భారీఎత్తున అవినీతికి పాల్పడ్డారన్నారు. రాష్ట్రాన్ని పట్టిపీడిస్తున్న జగనాసురుడ్ని గద్దెదించడానికి ఎంతమంది కలిసినా తప్పులేదన్నారు. రాక్షసపాలనను అంతమొందించడానికి చంద్రబాబు, పవనన్న కలసి నడవాలని నిర్ణయించుకున్నారన్నారు. మాజీమంత్రి కాల్వ శ్రీనివాసులును 50వేల మెజారిటీతో గెలిపించుకుంటామన్నారు. యువగళం పాదయాత్ర ద్వారా 226రోజులు సుదీర్ఘ పాదయాత్ర చేసిన లోకేష్ కు మంజునాథ్ గౌడ్ అభినందనలు తెలిపారు.

## అంబటికి టిక్కెట్ ఇస్తే 25 వేల ఓట్ల తేడాతో ఓటమి

**- తేల్చిచెప్పిన వైసీపీ అసమ్మతి నేతలు**

సత్తెనపల్లి, చైతన్యరథం: 'మంత్రి అంబటి రాంబాబుకు సత్తెనపల్లి టికెట్ రాకుండా చూడండి. కాదని ఆయనకే ఇస్తే 25 వేల పైచిలుకు ఓట్ల తేడాతో ఓడిపోవడం ఖాయం' అని అసమ్మతి నేతలు పల్నాడు జిల్లా నరసరావుపేట పార్లమెంటు వైకాపా సమన్వయకర్త అనిల్‌కుమార్ యాదవ్‌కు తేల్చిచెప్పారు. అంబటి అసమ్మతి నాయకులు, కార్యకర్తలు శనివారం నరసరావుపేటలో అనిల్‌కుమార్‌ను కలిశారు. సత్తెనపల్లిలో వైకాపా పరిస్థితిని ఆయనకు వివరించారు. "పార్టీలో గ్రూపు విభేదాలకు అంబటి ఆజ్యం పోశారు. మొదట్నుంచి వైకాపాలో ఉంటున్న వారిని ఇబ్బందులకు గురిచేశారు. దందాలు చేయిస్తున్నారు. జగన్‌మోహన్‌రెడ్డి చెప్పారని గతంలో అంబటి కోసం పనిచేశాం. ఈసారి పనిచేయలేం' అని వివరించారు. సత్తెనపల్లి వ్యవహారాన్ని సీఎం జగన్ దృష్టికి తీసుకెళ్తానని అనిల్‌కుమార్ వారికి హామీ ఇచ్చినట్లు తెలిసింది. ఆయన్ను కలిసిన వారిలో వైకాపా నాయకులు డాక్టర్ గజ్జల నాగభూషణరెడ్డి, చిట్టా విజయభాస్కరరెడ్డి, మర్రి వెంకట్రామిరెడ్డి, బ్రహ్మారెడ్డి, శ్రీనివాసరెడ్డి తదితరులు ఉన్నారు.

చైతన్యరథం

# మేదరమెట్లలోనూ జగన్ అబద్ధాల విషపు జల్లు: అచ్చెన్నా

- హామీలు నిలబెట్టుకున్నానన్న జగన్ మాట.. పచ్చి అబద్ధం
- 85% హామీలు అమలు చేయకుండా మాట తప్పాడు
- బాబాయి గొడ్డలివేటు పాపంతో పులివెందులలో ఎలా గెలుస్తావో చూసుకో
- జగన్ కల రూ.10 లక్షల కోట్ల దోపిడి.. జిల్లాకొక సొంత ప్యాలెస్ నిర్మాణం
- ప్రజా విశ్వాసం కోల్పోయినందునే సభకు నిండా లక్ష మంది కూడా రాలేదు
- తన మోసాల్ని టీడీపీకి అంటగట్టి చెప్పిన అబద్ధమే వందసార్లు చెప్పడం జగన్ నైజం



ఆమరావతి, చైతన్యరథం: మేదరమెట్ల సిద్ధం సభలోనూ ఎప్పటి మాదిరిగానే సిఎం జగన్‌రెడ్డి అబద్ధాల విషపు జల్లు కురిపించారని టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు కె.అచ్చెన్నాయుడు అన్నారు. ఈమేరకు ఆయన ఆదివారం పత్రికా ప్రకటన విడుదల చేశారు. ఆ ప్రకటనలో "మద్య నిషేధం చేశాకే ఓటు అడుగుతానన్న జగన్.. మాట తప్పి మడమతిప్పాడు. ఓటు అడిగే హక్కు కోల్పోయాడు. నాసిరకం మద్యం పోసి 35 లక్షల మంది ఆరోగ్యాలు నాశనం చేశాడు. నాసిరకం మద్యం వల్ల కిడ్నీ, లివర్ చెడిపోయి 30,000 మంది ప్రాణాలు పోయి, వారి భార్యల మాంగల్యాలు మంట కలిశాయి. నాసిరకం మద్యంలో జగన్ లక్ష కోట్లు కమిషన్ కొట్టేశాడు. అందుకే డిజిటల్ పేమెంట్స్ లేకుండా చేశారు. 2.3 లక్షల ప్రభుత్వ ఉద్యోగాలు భర్తీ చేస్తానని చెప్పి మాట తప్పాడు. అధికారంలోకి వచ్చిన వారంలో.. సిపిఎస్ రద్దు చేస్తానని చెప్పి మాట తప్పాడు. అంగన్వాడీలకు తెలంగాణ కన్నా అదనంగా రూ.1000 పెంచుతానని హామీ ఇచ్చి మాట తప్పాడు. విద్యుత్ చార్జీలు పెంచనన్న హామీకి విరుద్ధంగా 9సార్లు పెంచి.. రూ.64 వేల కోట్ల కరెంటు చార్జీల భారం ప్రజలపై మోపి మాట తప్పాడు. ఇసుక సరఫరాపై మాట తప్పాడు. ఉచిత ఇసుకను రద్దు చేసి రూ.50 వేల కోట్ల కుంభకోణం చేశాడు. 40 లక్షల మంది భవన నిర్మాణ కార్మికులకు ఉపాధి పోగొట్టాడు. ఇద్దరు బిడ్డలకు అమ్మ ఒడి హామీపై మాట తప్పాడు. అమ్మ ఒడికి రూ.13,000 ఇచ్చి నాన్న బుడ్డిలో లక్ష కొట్టేస్తున్నాడు. ఇలా నవరత్నాలను నవమోసాలు చేశాడు. ఫీజు రీయింబర్స్ మెంట్ చంద్రబాబు 16 లక్షల మందికి ఇవ్వగా.. దాన్ని జగన్ 9 లక్షలకే కుదించి 7 లక్షల మంది విద్యార్థులకు నష్టం చేశాడు. రైతు భరోసాకు రూ. 12,500 హామీపై మాట తప్పాడు. రాష్ట్ర నిధుల నుండి రూ.7,500 మాత్రమే ఇస్తున్నాడు. కేంద్రం ఇచ్చేరు రూ.6,000 తానే ఇచ్చినట్టుగా అబద్ధాలు చెబుతున్నాడు. పైగా ఒక్కో రైతుకు లక్ష రూపాయలు లబ్ధి చేకూర్చిన రైతు రుణమాఫీని రద్దు చేశాడు. పెట్రోల్, డీజిల్ రేట్లు తగ్గిస్తానన్న హామీపై మాట తప్పాడు.. పైగా పెట్రోల్ రేట్లలో ఏపీ దేశంలో మొదటి స్థానంలో ఉంది. 25 లక్షల పక్కా ఇళ్లు ఉచితంగా నిర్మిస్తానన్న హామీపై మాట తప్పాడు. ఇంటి నిర్మాణాల పేరుతో పేదల్ని అప్పుల పాలు చేశాడు. సెంటు పట్టా పేరుతో రూ.7వేల కోట్లు కుంభకోణం చేశాడు. ఇలా 85% హామీలు అమలు చేయకుండా మాట తప్పాడు. మడమతిప్పాడు. 99% హామీలు అమలు చేశానని పచ్చి అబద్ధాలు చెబుతున్నాడు. పంచాయతీలు, మున్సిపాల్టీలకు కేంద్రం పంపిన 12వేల కోట్ల నిధులను జగన్ దారి మళ్లించి స్థానిక సంస్థల్ని నాశనం చేశాడు. ధరలు, పన్నులు, చార్జీలు, అప్పుల బాదుడుతో ఒకే కుటుంబంపై రూ. 8లక్షల భారం మోపాడు. ఇచ్చేది గోరంత, కొట్టేసేది కొండంత. అన్న క్యాంటీన్లు, పండగ కానుకలు, నిరుద్యోగ భృతి, పసుపు కుంకుమ లాంటి 120 చంద్రన్న సంక్షేమ పథకాలు రద్దు చేశాడు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ సబ్ ప్లాన్ నిధులు ఒక లక్ష కోట్లు దారి మళ్ళించాడు. 14 లక్షల అసైన్మెంట్ భూములను వైసీపీ మూకలు కబ్జా చేశారు. ప్రశ్నించిన దళిత, బడుగు, బలహీన వర్గాల 1000 మందికిపైగా హత్యలు చేశారు. జగన్ పాలనలో అన్ని వర్గాలు నష్టపోయాయి. నేర పాలనలో ఐదు కోట్ల మంది బాధితులే. బాధితులందరూ ఏకమయ్యారు. ప్రజా ఆకాంక్ష మేరకు టీడీపీ, జనసేన, బీజేపీ ఒకటై నియంత దోపిడీని అంతం చేస్తామని జగన్ భయపడుతున్నాడు. జగన్‌కు ప్రజాబలం ఉంటే ప్రతిపక్షాల ఐక్యతను చూసి ఎందుకు భయపడుతున్నారు?. ప్రతిపక్షాల ఐక్యతతో జగన్ ఎన్నికల అక్రమాలు సాగవని ప్లాంట్లు తడుపుకుంటున్నారు. తన చుట్టూ ఉన్న వేలాదిమంది మాఫియాల ఆటలు సాగవని బెంబేలెత్తుతున్నాడు. ప్రజల్ని మోసం చేయడానికి, మాయ చేయడానికి మేదరమెట్లకు 6 జిల్లాల్లోని 50 నియోజకవర్గాల నుండి ఆర్టీసీ, ప్రైవేటు బస్సుల్లో వంద కోట్లు ఖర్చు చేసి జనాన్ని తరలించే ప్రయత్నం చేశారు. అయినా సభ వెలవెలబోయింది. అందుకే మీడియాపై ఆంక్షలు పెట్టారు. జగన్ ది వాపే గానీ బలం కాదని తేలిపోయింది" అని అచ్చెన్నాయుడు పేర్కొన్నారు.

## బీజేపీ నేతలతో పవన్ భేటి

### - సీట్ల సర్దుబాటుపై చర్చలు



విజయవాడ, చైతన్యరథం: జనసేన పార్టీ అధ్యక్షుడు పవన్ కల్యాణ్ ఆదివారం బీజేపీ నేతలతో సమావేశమయ్యారు. ఏపీలో జనసేన-టీడీపీ-బీజేపీ మధ్య పొత్తు కుదిరిన నేపథ్యంలో ఈ సమావేశం ప్రాధాన్యత సంతరించుకుంది. విజయవాడలో జరిగిన ఈ సమావేశానికి బీజేపీ నుంచి కేంద్రమంత్రి గజేంద్ర సింగ్ షెకావత్, బీజేపీ జాతీయ ఉపాధ్యక్షుడు బైజయంత్ పండా హాజరయ్యారు. పొత్తు కుదిరిన నేపథ్యంలో, పోటీ చేసే స్థానాలపై పవన్, షెకావత్, పురందేశ్వరి చర్చలు జరిపారు. లోక్ సభ, అసెంబ్లీ అభ్యర్థుల ఎంపికపై ఇరుపార్టీల నేతలు సమాలోచనలు చేశారు.

## టీడీపీ లీగల్ సెల్‌లో కొత్తగా ఏడుగురికి అవకాశం

### - కె.అచ్చెన్నాయుడు

అమరావతి, చైతన్యరథం: టీడీపీ లీగల్ సెల్ రాష్ట్ర కమిటీని విస్తరిస్తూ కొత్తగా ఏడుగురికి అవకాశం కల్పించారు. టీడీపీ అధినేత నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు ఈ నియమాకాలు చేపట్టినట్లు పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు కె.అచ్చెన్నాయుడు తెలిపారు. రాష్ట్ర కమిటీలోకి కొత్తగా ఏడుగురు కార్యదర్శులను తీసుకున్నారు. రాజానగరం అసెంబ్లీ నియోజకవర్గం నుండి వై.దుర్గారావు, పర్చూరు నియోజకవర్గం నుండి ఏ.వేణుగోపాల్‌రావు, సత్తెనపల్లి నియోజకవర్గం నుండి ఏ.జయరామ్, పత్తికొండ నియోజకవర్గం నుండి కలమాడి సురేష్‌కుమార్, పాణ్యం నియోజకవర్గం నుండి జి.నాగముని, అనంతపురం అర్బన్ నుండి పి.లక్ష్మన్న, కడప నుండి షేక్ యజ్దాని బాషాను రాష్ట్ర కమిటీలోకి కార్యదర్శులుగా తీసుకున్నారు.

## సీట్లపై ఒకట్రెండు రోజుల్లో స్పష్టత: పురంధేశ్వరీ



విజయవాడ,చైతన్యరథం: పొత్తులపై జాతీయ నాయకత్వం నిర్ణయం తీసుకుందని భాజపా ఏపీ రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుబాటి పురందేశ్వరి అన్నారు. విజయవాడలో భాజపా ప్రచార రథాలను ప్రారంభించిన సందర్భంగా ఆమె మాట్లాడారు. తెదేపా-జనసేన పార్టీలతో పొత్తు ఏర్పడటం సంతోషమన్నారు. సీట్ల విషయంపై ఒకట్రెండు రోజుల్లో స్పష్టత వచ్చే అవకాశం ఉందని చెప్పారు. దుష్ట శిక్షణ, శిష్ట రక్షణ కోసమే ఈ పొత్తులని తెలిపారు. రాష్ట్రంలో అరాచకాల అంతానికి అందరూ కలవాలని పురందేశ్వరి పిలుపునిచ్చారు. మరోవైపు మేనిఫెస్టో రూపకల్పనకు భాజపా అభిప్రాయ సేకరణ చేపట్టనుంది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుంచి ప్రజలు ఏం ఆశిస్తున్నారనే అంశంపై ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టనున్నారు. ఇందుకోసం 9 జిల్లాలకు ఆ పార్టీ మేనిఫెస్టో రథాలను పంపనుంది.

## జగన్ పాలనలో సీమ ప్రజల బతుకు ఛిద్రం: లోకేష్

రాయదుర్గం, చైతన్యరథం: జగన్ ది దరిద్ర పాదమని, గత 50 ఏళ్లలో ఎన్నడూ లేనివిధంగా అనంతపురం జిల్లా ప్రజలు తీవ్ర దుర్భిక్ష పరిస్థితులను ఎదుర్కొంటున్నారని నారా లోకేష్ పేర్కొన్నారు. శంఖారావం కార్యక్రమంలో పాల్గొనేందుకు వెళ్తుండగా రాయదుర్గం నియోజకవర్గం మాల్యం గ్రామంలో సాగునీరు లేక బీడువారిన పొలాలు, గతుకుల రోడ్లు చూసి ఆయన చలించిపోయాను. ప్రజల కష్టాలను గాలికొదిలేసి... ల్యాండ్, శ్యాండ్, వైన్, మైన్‌ల పేరుతో ప్రజల రక్తాన్ని తాగుతున్న జగన్ రాయలసీమ బిడ్డ కాదు.. ఈ ప్రాంతానికి పట్టిన క్యాన్సర్ గడ్డ అని అన్నారు. అయిదేళ్ల పాలనలో పట్టుమని పదెకరాలకు కూడా సాగునీరు అందించలేని అసమర్థుడని ధ్వజమెత్తారు. గత ప్రభుత్వ హయాంలో డ్రిప్ ఇరిగేషన్ ద్వారా లక్షలాది సీమ రైతుల జీవితాల్లో వెలుగులు నింపడమేగాక కరువుసీమలో కార్లపంట పండించిన అపర భగీరథుడు మన చంద్రన్న అని గుర్తు చేశారు. గజదొంగ జగన్ కావాలో, విజనరీ లీడర్ చంద్రబాబు కావాలో తేల్చుకోవాల్సింది విజ్ఞులైన సీమ ప్రజలేనన్నారు.





## టూకీగా..

### జనసేనలోకి వైసీపీ సీనియర్ నేత

వైసీపీకి రాజీనామా చేస్తున్నట్లు విజయనగరం జిల్లా వైసీపీ సీనియర్ నాయకుడు కాకర్లపూడి శ్రీనివాసరాజు ప్రకటించారు. భోగాపురంలో రాజీనామా ప్రకటన చేయనున్నారు. త్వరలో అనుచరులతో జనసేనలో చేరుతున్నట్లు ప్రకటించారు. నెల్లిమర్ల జనసేన అభ్యర్థి లోకం మాధవి గెలుపునకు సహకరిస్తామని హామీ ఇచ్చారు.

### ఆదివాసీల మన్యం బంద్

ఆదివాసీలు ఆదివారం నాడు రాష్ట్రవ్యాప్తంగా మన్యం బంద్ పాటించారు. రాష్ట్ర వ్యాప్తంగా గిరిజన సమస్యలు పరిష్కరించాలని కోరుతూ పాడేరులో రహదారిపై ఆదివాసీల నిరసన చేపట్టారు. దీంతో రాకపోకలకు అంతరాయం కల్గింది. అటవీ ఉత్పత్తులకు గిట్టుబాటు ధర కల్పించాలని డిమాండ్ చేశారు. షెడ్యూల్ ప్రాంతంలోని గిరిజనులకు వంద శాతం ఉద్యోగాలు కల్పించాలని డిమాండ్ చేశారు.

### అవినాష్‌రెడ్డి బెయిల్ రద్దుకు దస్తగిరి పిటీషన్

ఎంపీ అవినాష్‌రెడ్డి బెయిల్ రద్దు చేయమంటూ హైకోర్టులో దస్తగిరి పిటిషన్ దాఖలు చేశారు. వివేకా హత్య కేసులో అప్రూవర్‌గా మారిన తనపై తప్పుడు సాక్ష్యం చెప్పాలంటూ వేధిస్తున్నారని దస్తగిరి పిటిషన్ వేశారు. కడప జైల్లో తనకు డబ్బు ఆశ చూపి తప్పుడు సాక్ష్యం చెప్పాలని ఒత్తిడి తీసుకువచ్చారని ఇప్పటికే దస్తగిరి కోర్టుకు విన్నవించారు. దస్తగిరి తరుపున న్యాయవాది జడ శ్రవణ్‌కుమార్ పిటిషన్ దాఖలు చేశారు. తమకు అనుకూలంగా సాక్ష్యం చెప్పకపోతే తన కుటుంబసభ్యుల్ని చంపేస్తామని బెదిరిస్తున్నారని అవినాష్‌రెడ్డి, అనుచరులపై దస్తగిరి ఆరోపణలు చేశారు. ఈనెల 12 పిటిషన్‌పై విచారణ జరగనుంది.

### నారా లోకేష్ పర్యటనలో భద్రతా లోపాలు

నారా లోకేశ్ పర్యటనలో భద్రతా లోపాలు చోటుచేసుకున్నాయి. శంఖారావం సభల్లో జనాలను పోలీసులు కంట్రోలు చేయలేకపోయారు. దీంతో నారా లోకేశ్ సెక్యూరిటీ సిబ్బందికి గాయాలయ్యాయి. భద్రతా లోపంపై అనంతపురం ఎస్పీకి కాలువ శ్రీనివాసులు ఫిర్యాదు చేశారు. లోకేశ్ పర్యటనలో భద్రతా వైఫల్యాలపై వెంటనే చర్యలు తీసుకోవాలని కాలువ శ్రీనివాసులు కోరారు.

### టీడీపీ కార్యకర్తపై పేర్ని అనుచరుల దాడి

వైసీపీ ఇన్‌ఛార్జ్ పేర్ని కృష్ణమూర్తి అనుచరులు మచిలీపట్నంలో వీరంగం సృష్టించారు. ఉల్లిపాలెంకు చెందిన టీడీపీ కార్యకర్త ఈడే యశ్వంత్‌పై వారు దాడి చేశారు. ఈ ఘటనలో అతడికి తీవ్రగాయాలు అయ్యాయి. ప్రాణాపాయ స్థితిలో ఉన్న బాధితుడిని స్థానికులు ప్రభుత్వాసుపత్రికి తరలించారు. అక్కడ టీడీపీ నేత, మాజీ మంత్రి కొల్లు రవీంద్ర ఆయన్ను పరామర్శించి ధైర్యం చెప్పారు. పార్టీ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు.

# దేశంలో పొత్తులు కొత్తమే కాదు

- రాష్ట్రానికి పట్టిన శని వదిలించుకోవడానికే పొత్తు
- వైసీపీ పతనం ఖాయం... పోటీ చేసేందుకు అభ్యర్థులు కరువు
- టెక్కలిలో అచ్చెన్నాయుడు సమక్షంలో టీడీపీలో చేరిన వైసీపీ నాయకులు

టెక్కలి (చైతన్యరథం): రాష్ట్రంలో టీడీపీ, జనసేన, బీజేపీలు అధికారం చేపట్టబోతున్నాయని, ఈ విషయం తెలిసి వైసీపీ నేతలు, సీఎం జగన్ పిచ్చెక్కి మాట్లాడుతున్నారని.. దేశంలో పొత్తులు కొత్త కాదన్న విషయాన్ని జగన్ తెలుసుకుంటే మంచిదని తెలుగుదేశంపార్టీ రాష్ట్ర అధ్యక్షుడు కింజరాపు అచ్చెన్నాయుడు వ్యాఖ్యానించారు. ఈ మేరకు టెక్కలిలో ఆయన మీడియాతో మాట్లాడుతూ... నీ తండ్రి కాంగ్రెస్‌లో ఉండగా టీఆర్‌ఎస్, కమ్యూనిస్టులతో ఎందుకు పొత్తు పెట్టుకున్నారో చెప్పాలని జగన్‌ను సూటీగా ప్రశ్నించారు. టీడీపీ అధికారం కోసం పొత్తు పెట్టుకోలేదని, పొత్తు చారిత్రాత్మక అవసరం అని, రాష్ట్రానికి పట్టిన శని వదిలించుకోవటానికి పొత్తు పెట్టుకున్నామని స్పష్టం చేశారు. ప్రజల మనోభావాలు అర్థం చేసుకున్న అనుభవం ఉన్న నేతగా చంద్రబాబు పొత్తుకు వెళ్లారన్నారు. వైసీపీ పతనం ఖాయమని, టీడీపీ టికెట్ల కోసం అభ్యర్థులు క్యూ కడుతున్నారన్నారు. ఆదివారం టెక్కలి నియోజకవర్గం నందిగాం మండలం కొత్త ఆగ్రహం పంచాయతీ జడ్వాడ, గిరిజన గ్రామాలైన



ఎస్.పురం, చిన్నగురువుపురం, వెంకటపురం, రధాజనబొడ్డుపాడు తదితర గ్రామాలకు చెందిన పలువురు వైసీపీ నాయకులు, కార్యకర్తలు అచ్చెన్నాయుడు సమక్షంలో టీడీపీలో చేరారు. వారికి ఆయన పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు.

**చంద్రబాబుకు బుర్ర ఉంది... జగన్‌కు లేదు**

వైసీపీలో పోటీ చేసే అభ్యర్థులు కారువయ్యారని, కుర్చీకి మూడు కాలు ఉంటే పడిపోతుందని విజయసాయిరెడ్డి అంటున్నారని, మా కుర్చీ వైసీపీ కుర్చీని మడత పెట్టేయటం ఖాయమని.. వైసీపీని ప్రజలు అసహ్యించుకుంటున్నారని అచ్చెన్నాయుడు అన్నారు. వాలంటీర్ వ్యవస్థను కొనసాగిస్తామని, కానీ ప్రజల డబ్బు తీసుకుని వైసీపీకి ఊడిగం చేస్తే ఖబడ్దార్ అంటూ హెచ్చరించారు. టీడీపీ అధికారంలోకి వస్తే సంక్షేమ పథకాలు ఉండవని జగన్ కొత్త నాటకం ఆడుతున్నారని, జగన్‌కు సంక్షేమ పథకాల గురించి మాట్లాడే నైతిక హక్కు లేదన్నారు. సంక్షేమానికి పేటెంట్ హక్కు టీడీపీదేనని.. సంక్షేమం ఎలా ఇస్తారని వైసీపీ మమ్మల్ని అడుగుతోందని.. జగన్‌కు బుర్ర లేదు...చంద్రబాబుకు బుర్ర ఉందని అన్నారు. తమ నాయకుడు విజన్ ఉన్న నాయకుడని, పెట్టుబడులు తెచ్చే సత్తా చంద్రబాబుకు ఉందన్నారు. వైసీపీ కంటే మెరుగైన సంక్షేమ పథకాలు అందిస్తామని అచ్చెన్నాయుడు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు పెద్దఎత్తున పాల్గొన్నారు.

## కుక్క కాటు... చెప్పు దెబ్బ

**నీలివార్త**

# బాబు గుండెల్లో జగన్ రైళ్లు పరిగెడుతున్నాయ్ : సీఎం జగన్

- సాక్షి వార్త

**నిప్పులాంటి నిజం**



- ప్రజల్ని మోసం చేయడానికి, మాయ చేయడానికి మేదరమెట్లకు 6 జిల్లాల్లోని 50 నియోజకవర్గాల నుండి ఆర్టీసీ, ప్రైవేటు బస్సుల్లో వంద కోట్లు ఖర్చు చేసి జనాన్ని తరలించే ప్రయత్నం చేశారు. అయినా సభ వెలవెలబోయింది. అందుకే మీడియాపై ఆంక్షలు పెట్టారు. జగన్ ది వాపే గానీ బలం కాదని తేలిపోయింది. ప్రజా విశ్వాసం కోల్పోయినందునే సభకు నిండా లక్ష మంది కూడా రాలేదు.
- హామీలు నిలబెట్టుకున్నానన్న జగన్ మాట.. పచ్చి అబద్ధం... 85% హామీలు అమలు చేయకుండా మాట తప్పాడు. సంక్షేమానికి బడ్జెట్‌లో జగన్ 15% ఖర్చు చేయగా.. చంద్రబాబు 19% ఖర్చు చేశారు. బాబాయి గొడ్డలివేటు పాపంతో పులివెందులలో ఎలా గెలుస్తావో చూసుకో... జగన్ కల రూ.10 లక్షల కోట్ల దోపిడి.. జిల్లాకొక సొంత ప్యాలెస్ నిర్మాణం. తన మోసాల్ని టీడీపీకి అంటగట్టి చెప్పిన అబద్ధమే వందసార్లు చెప్పడం జగన్ నైజం.
- మద్య నిషేధం చేశాకే ఓటు అడుగుతానన్న జగన్.. మాట తప్పి మడమతిప్పాడు. ఓటు అడిగే హక్కు కోల్పోయాడు. నాసిరకం మద్యం పోసి 35 లక్షల మంది ఆరోగ్యాలు నాశనం చేశాడు. నాసిరకం మద్యం వల్ల కిడ్నీ, లివర్ చెడిపోయి 30,000 మంది ప్రాణాలు పోయి, వారి భార్యల మాంగల్యాలు మంట కలిశాయి. నాసిరకం మద్యంలో జగన్ లక్ష కోట్లు కమిషన్ కొట్టేశాడు. అందుకే డిజిటల్ పేమెంట్స్ లేకుండా చేశారు.
- 2.3 లక్షల ప్రభుత్వ ఉద్యోగాలు భర్తీ చేస్తానని చెప్పి మాట తప్పాడు.
- అధికారంలోకి వచ్చిన వారంలో.. సిపిఎస్ రద్దు చేస్తానని చెప్పి మాట తప్పాడు.
- అంగన్వాడీలకు తెలంగాణ కన్నా అదనంగా రూ.1000 పెంచుతానని హామీ ఇచ్చి మాట తప్పాడు.
- విద్యుత్ చార్జీలు పెంచనన్న హామీకి విరుద్ధంగా 9సార్లు పెంచి.. రూ.64 వేల కోట్ల కరెంటు చార్జీల భారం ప్రజలపై మోపి మాట తప్పాడు.
- ఇసుక సరఫరాపై మాట తప్పాడు. ఉచిత ఇసుకను రద్దు చేసి రూ.50 వేల కోట్ల కుంభకోణం చేశాడు. 40 లక్షల మంది భవన నిర్మాణ కార్మికులకు ఉపాధి పోగొట్టాడు.
- ఇద్దరు బిడ్డలకు అమ్మ ఒడి హామీపై మాట తప్పాడు. అమ్మ ఒడికి రూ.13,000 ఇచ్చి నాన్న బుడ్డిలో లక్ష కొట్టేస్తున్నాడు. ఇలా నవరత్నాలను నవమోసాలు చేశాడు. ఫీజు రీయంబర్స్ మెంట్ చంద్రబాబు 16 లక్షల మందికి ఇవ్వగా.. దాన్ని జగన్ 9 లక్షలకే కుదించి 7 లక్షల మంది విద్యార్థులకు నష్టం చేశాడు.
- రైతు భరోసాకు రూ. 12,500 హామీపై మాట తప్పాడు. రాష్ట్ర నిధుల నుండి రూ.7,500 మాత్రమే ఇస్తున్నాడు. కేంద్రం ఇచ్చేరు రూ.6,000 తానే ఇచ్చినట్టుగా అబద్ధాలు చెబుతున్నాడు. పైగా ఒక్కో రైతుకు లక్ష రూపాయలు లబ్ది చేకూర్చిన రైతు రుణమాఫీని రద్దు చేశాడు.
- పెట్రోల్, డీజిల్ రేట్లు తగ్గిస్తానన్న హామీపై మాట తప్పాడు.. పైగా పెట్రోల్ రేట్లలో ఏపీ దేశంలో మొదటి స్థానంలో ఉంది.
- 25 లక్షల పక్కా ఇళ్లు ఉచితంగా నిర్మిస్తానన్న హామీపై మాట తప్పాడు. ఇంటి నిర్మాణాల పేరుతో పేదల్ని అప్పుల పాలు చేశాడు. సెంటు పట్టా పేరుతో రూ.7వేల కోట్లు కుంభకోణం చేశాడు.

ఇలా 85% హామీలు అమలు చేయకుండా మాట తప్పాడు. మడమతిప్పాడు. 99% హామీలు అమలు చేశానని పచ్చి అబద్ధాలు చెబుతున్నాడు. పంచాయతీలు, మున్సిపాల్టీలకు కేంద్రం పంపిన 12వేల కోట్ల నిధులను జగన్ దారి మళ్లించి స్థానిక సంస్థల్ని నాశనం చేశాడు.

పుణ్యభూమి నా దేశం నమో నమామి

సంపాదకీయం

## తాటాకు చప్పుళ్లు!

[illegible]

# ఎన్నికల ప్రక్రియ..
# మొక్కుబడి తంతేనా..!?

[illegible]



## వాలంటీర్లూ.. ప్రలోభాలూ

[illegible]

## మాటకు మాట

ప్రధాని నరేంద్ర మోదీకి ఒకటే సూటి ప్రశ్న,
ఆంధ్రకు ఇచ్చిన ప్రత్యేక హోదా ఏమైంది: జగన్





[illegible]

# తెలుగు ప్రజల భవిష్యత్తే చంద్రబాబు లక్ష్యం !

- టీడీపీ-జనసేన-బీజేపీ కలయిక చారిత్రక అవసరం
- రాష్ట్రాన్ని గాడిలో పెట్టాలనే చంద్రబాబు సంకల్పం
- బెంగుళూరులో పర్చూరు వాసుల ఆత్మీయ సమావేశం
- టీడీపీ బాపట్ల పార్లమెంట్ అధ్యక్షులు ఎమ్మెల్యే ఏలూరి
- బెంగుళూరులో ఎమ్మెల్యే ఏలూరికి ఘన స్వాగతం





[illegible]

## ఆకాశమే హద్దుగా అభివృద్ధి చేసి చూపిస్తా !

- దగాపడిన ప్రతి గ్రామాన్ని అభివృద్ధిలో పరుగులు పెట్టిస్తా
- నా నియోజకవర్గాన్ని దేశంలో అత్యున్నత స్థానంలో ఉంచుతానని వర్ల కుమార్ రాజా హామీ



[illegible]

## రాష్ట్రాన్ని సర్వనాశనం చేసిన జగన్‌రెడ్డి

- వేమూరులో ఎన్నికల ప్రచారం నిర్వహించిన నక్కా ఆనందబాబు

[illegible]



## నారా లోకేశ్ సహకారంతో తాడేపల్లిలో రెండవ రోజు క్యాన్సర్ స్క్రీనింగ్ శిబిరం

- క్యాన్సర్ స్క్రీనింగ్ శిబిరాలకు ప్రజల నుంచి అపూర్వ స్పందన
- రూ. 5 వేలు విలువ చేసే క్యాన్సర్ నిర్ధారణ పరీక్షలు ఉచితంగా చేయడం పట్ల ప్రజలు హర్షం



[illegible]

చైతన్యరథం

## తెలుగుదేశం పార్టీ

# ఎన్డీఏలో చేరికకు సకల జనుల ఆమోదం

**- మాజీమంత్రి ప్రత్తిపాటి పుల్లారావు**

చిలకలూరిపేట (చైతన్యరథం): తెలుగుదేశం పార్టీ ఎన్డీఏలో చేరికకు తెలుగు ప్రజల నుంచి విశేష ఆమోదం ఉందని మాజీమంత్రి, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ప్రత్తిపాటి పుల్లారావు అన్నారు. జగన్‌రెడ్డి ఐదేళ్ల పాలనలో అభివృద్ధి కుంటుపడిందని, రాష్ట్రం మళ్లీ గాడినపడాలంటే కేంద్రం సహకారం తప్పనిసరి అని ఆయన పేర్కొన్నారు. కేంద్రం నుంచి అధిక సంఖ్యలో నిధులు రాబట్టేందుకే తెలుగుదేశం పార్టీ బీజేపీతో పొత్తుకు అంగీకారం తెలిపిందని ప్రత్తిపాటి వెల్లడించారు. ఎన్నికల సమయంలో ఓటర్లను భయభ్రాంతులకు గురిచేయడం, ప్రజాస్వామ్యాన్ని వైకాపా ఖూనీ చేయకుండా ఉండాలంటే పొత్తు తప్పనిసరి అని ఆయన అభిప్రాయపడ్డారు. భాజపాతో పొత్తు అన్న మరుక్షణం నుంచే అధికార వ్యవస్థలో వణుకు మొదలైందని, తప్పుచేసిన అధికారులు బదిలీలకు సిద్ధపడ్డారని ప్రత్తిపాటి వ్యాఖ్యానించారు. శంఖారావం కార్యక్రమంలో భాగంగా చిలకలూరిపేట పట్టణంలోని 10, 19, 20 వార్డుల్లో సూపర్ సిక్స్ పథకాలు, కలలకు రెక్కలుపై ఇంటింటా ప్రచారం నిర్వహించి ప్రజలకు అవగాహన కల్పించారు. సూపర్ సిక్స్ హామీల మేనిఫెస్టో కార్డులు ఇంటింటికీ పంపిణీ చేశారు. తెదేపా కూటమి అధికారంలోకి వస్తే అమలు చేసే పథకాలను వివరించారు. అనంతరం నిర్వహించిన ప్రజావేదిక సమావేశంలో ప్రత్తిపాటి మాట్లాడారు. బీజేపీతో పొత్తును ముస్లిం మైనార్టీ వర్గాలూ సైతం స్వాగతిస్తున్నాయని, జగన్‌లాంటి దుర్మార్గుడి పాలన అంతం కావాలంటూ ముస్లిం పెద్దలు తనకు ఫోన్లు చేసి వ్యాఖ్యానించినట్లు ఆయన తెలిపారు. సిద్ధం సభ పేరిట జగన్‌రెడ్డి రాష్ట్రంలో అరాచకం సృష్టిస్తున్నారని మండిపడ్డారు. సభకు రాని జనంపై



దాడి చేయడం, వందల కిలోమీటర్ల దూరం నుంచి జనాన్ని తరలించడం జగన్ ఓటమికి నిదర్శనమన్నారు. జనం లేని విషయం ఎక్కడ బయటపడుతుందనే మీడియాను సైతం వైసీపీ నియంత్రించడం ఘోరమన్నారు. సభకు రావాలంటూ మీడియాను తీసుకెళ్లడం పార్టీలకు ఆనవాయితీ అని.. కానీ తన రాజకీయ జీవితంలో తొలిసారి మీడియా రావద్దంటూ నోటీసులు ఇవ్వడం చూస్తున్నన్నారు.

**జనసేన నేత తోట రాజా రమేష్**

సార్వత్రిక ఎన్నికల్లో రాష్ట్ర భవిష్యత్తు కోసం ప్రతిఒక్కరూ తెలుగుదేశం-బీజేపీ-జనసేన కూటమిని గెలిపించాలని నియోజకవర్గ జనసేన సమన్వయకర్త తోట రాజా రమేష్ కోరారు. జగన్‌రెడ్డి ప్రభుత్వం ప్రజలను అన్నివిధాలా మోసం చేసిందని దుయ్యబట్టారు. జనసేన-తెలుగుదేశం-బీజేపీ కూటమి విజయానికి ప్రజలంతా సంపూర్ణ సహకారం అందించాలన్నారు. అభివృద్ధి, సంక్షేమమే తమ కూటమి నినాదమన్నారు.

# జగన్‌ది వాపే గానీ బలం కాదు

**- వందల కోట్లు ఖర్చు చేసిన వెలవెలబోయిన మేదరమెట్ల సభ**

**- ఆరు జిల్లాల్లోని 50 నియోజకవర్గాల నుంచి జనసమీకరణ**

**- మీడియాపై ఆంక్షలు పెట్టడం దుర్మార్గం : మన్నవ మోహనకృష్ణ**

గుంటూరు పశ్చిమ (చైతన్యరథం): ఆదివారం మేదరమెట్లలో నిర్వహించిన వైసీపీ చివర సిద్ధం సభ జగన్‌లోని భయాన్ని బయటపెట్టిందని, అయనది వాపేగానీ బలం కాదని మరోసారి తేలిపోయిందని టీడీపీ రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శి, గుంటూరు పశ్చిమ నియోజకవర్గ టీడీపీ నేత మన్నవ మోహనకృష్ణ వ్యాఖ్యానించారు. వందల కోట్లు ఖర్చు చేసి ఆరు జిల్లాల్లోని 50 నియోజకవర్గాల నుంచి 2,800 ఆర్టీసీ బస్సులు, ప్రైవేటు వాహనాల్లో జనాన్ని తరలించి మీడియాపై ఆంక్షలు పెట్టి మరి నిర్వహించి సభలో పచ్చి అబద్ధాలు చెప్పి తన మోసాల్ని టీడీపీకి అంటగట్టే ప్రయత్నం చేశారని మండిపడ్డారు. మేదరమెట్ల సభలో పార్టీ మేనిఫెస్టో విడుదల చేస్తామని తన పార్టీ నేతలతో ఊరగొట్టిన జగన్... మేనిఫెస్టోపై ప్రకటన చేయకపోవడం చూస్తుంటే ఎన్నికలకు వైసీపీ సిద్ధంగా లేదనే సంకేతాలు ఇచ్చినట్లుగా ఉందన్నారు. మద్య నిషేధం చేశాకే ఓటు అడుగుతానన్న జగన్.. మాట తప్పి మడమతిప్పాడని, వచ్చే ఎన్నికల్లో ఓటు అడిగే హక్కు కోల్పోయాడని అన్నారు. నాసిరకం మద్యం పోసి 35 లక్షల మంది ఆరోగ్యాలు నాశనం చేయడమే కాకుండా... నాసిరకం మద్యం వల్ల కిడ్నీ, లివర్ చెడిపోయి 30,000 మంది ప్రాణాలు పోయి, వారి భార్యల మాంగల్యాలు మంట కలవడానికి కారకులైయ్యారు. నాసిరకం మద్యంలో జగన్ లక్ష కోట్లు కమీషన్ కొట్టేశాడు. అందుకే డిజిటల్ పేమెంట్స్ లేకుండా



రాష్ట్ర టీఎన్టీయుసి సమావేశంలో మాట్లాడుతున్న మన్నవ

చేసి దోచుకున్నారని అన్నారు. 2.3 లక్షల ప్రభుత్వ ఉద్యోగాలు భర్తీ చేస్తానని చెప్పి మాట తప్పిన జగన్... అధికారంలోకి వచ్చిన వారంలో.. సిపిఎస్ రద్దు చేస్తానన్న హామీ ఏమైందని ప్రశ్నించారు. విద్యుత్ చార్జీలు పెంచనన్న హామీకి విరుద్ధంగా 9సార్లు పెంచి.. రూ.64 వేల కోట్ల కరెంటు చార్జీల భారం ప్రజలపై మోపారు. ఇసుక సరఫరాపై మాట తప్పడమే కాకుండా... ఉచిత ఇసుకను రద్దు చేసి రూ.50 వేల కోట్ల కుంభకోణానికి పాల్పడ్డారు. 40 లక్షల మంది భవన నిర్మాణ కార్మికులకు ఉపాధి పోగొట్టారని ధ్వజమెత్తారు. ఇద్దరు బిడ్డలకు అమ్మ ఒడి హామీపై మాట తప్పి... అమ్మఒడికి రూ.13,000 ఇచ్చి నాన్న బుడ్డిలో లక్ష కొట్టేస్తున్నాడు. ఇలా నవరత్నాలను నవమోసాలు అయ్యాయని, అని మన్నవ మోహనకృష్ణ వైసీపీ ప్రభుత్వంపై నిప్పులు చెరిగారు.

# టీడీపీ-జేఎస్పీ-బీజేపీ కూటమిని స్వాగతిస్తున్నాం

**- మాజీ మంత్రి కొనకళ్ళ నారాయణరావు**

మచిలీపట్నం (చైతన్యరథం): 2024 ఎన్నికల్లో తెలుగుదేశం, జనసేన, బీజేపీల కలయిక చారిత్రాత్మకమైంది కావున తెలుగుదేశం, జనసేన, బీజేపీల కూటమిని చాలా అవసరమని మాజీ పార్లమెంట్ సభ్యులు, కృష్ణాజిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కొనకళ్ళ నారాయణరావు స్వగృహంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... టీడీపీ-జేఎస్పీ-బీజేపీ కూటమి పార్టీ సభ్యులుగా మేము అందరం స్వాగత్తిస్తున్నామని రాష్ట్రంలో నెలకొన్న క్లిష్టపరిస్థితుల ఆధారంగా అధినేత చంద్రబాబునాయుడు పొత్తు నిర్ణయం తీసుకున్నారని. వైసీపీ నిరంకుశ పాలనను తుదముట్టించేందుకు బీజేపీ %--% టీడీపీ %--% జనసేన కలిసి పోటీ చేయనున్నాయి పేర్కొన్నారు. అదేవిధంగా జగన్‌రెడ్డి పాలనలో ఆంధ్రప్రదేశ్ ఆర్థిక సంక్షోభంలోకి నెట్టబడిందని అన్నారు. అప్పులాంధ్రప్రదేశ్‌గా మార్చింది ఈ జగన్ రెడ్డి ప్రభుత్వం. కులంతో సంబంధం లేకుండా బీసీలు, ఎస్సీ, ఎస్టీలపై దాడులు జగన్‌రెడ్డి ప్రభుత్వంలో జరిగాయి. వైసీపీ పాలనలో ప్రభుత్వం అంటే కేవలం జగన్‌రెడ్డి, విజయసాయిరెడ్డి, సజ్జల రామకృష్ణరెడ్డి, ధనుంజయ్ రెడ్డిగా మారిందన్నారు. ఈ ప్రభుత్వంలో బీసీలను ఎంత హీనంగా చూశారో వైసీపీ బీసీ సెల్ అధ్యక్షుడు జంగా కృష్ణమూర్తి మాటల్లోనే విన్నామని, బీసీలకు తెలుగుదేశం



పార్టీ పుట్టినిల్లు లాంటిందన్నారు. మొన్న జరిగిన జయహో బీసీ కార్యక్రమం ద్వారా మరోసారి రుజువైంది. ఇంత అరాచక జగన్ మోహన్‌రెడ్డి ప్రభుత్వాన్ని గద్దెదింపేందుకు మూడు పార్టీలు కలిసి వచ్చే ఎన్నికల్లో పోటీ చేయనున్నాయి. తెలుగుదేశం పార్టీపై కేంద్రంలో ఉన్న బీజేపీ పెద్దలకు కూడా నమ్మకం కలిగింది. అందుకే కేంద్రమే పొత్తులకు ఆహ్వానించింది. తెలుగు ప్రజల కోసం, ఆంధ్రప్రదేశ్ అభ్యున్నతి కోసం తెలుగుదేశం పార్టీ సంకల్పించిన మహాయజ్ఞానికి ఇటు జనసేనతో పాటు, బీజేపీ కూడా కలిసి వస్తోంది. నారా చంద్రబాబునాయుడు దార్శనిక పాలన ఆంధ్రప్రదేశ్ ప్రజలకు రక్షగా ఉంటుందని మేము నమ్మాము, అతిపెద్ద జాతీయ పార్టీతో పాటు దేశం మొత్తం మాకు మద్దతిస్తోందని తెలిపారు.

## పేద ప్రజల స్వయం ఉపాధికి అండగా ఉంటా ఆర్థిక సాయం అందిస్తా : కేశినేని శివనాథ్



విజయవాడ (చైతన్యరథం): సమాజానికి, పేద ప్రజలకు ఎవరు సేవ చేస్తారో వారే నిజమైన క్రైస్తవులు అని విజయవాడ పార్లమెంట్ నియోజకవర్గ తెలుగుదేశం నాయకులు కేశినేని శివనాథ్ వ్యాఖ్యానించారు. ఆదివారం విజయవాడ పశ్చిమ నియోజకవర్గం 42 డివిజన్ కొత్తపేట లోని జోసెఫ్ స్కూల్ బెత్తిస్దా మినిస్ట్రీస్ చర్చిలో కేశినేని శివనాథ్, విజయవాడ పశ్చిమ నియోజకవర్గం జనసేన ఇన్‌ఛార్జ్ పోతిన మహేష్‌తో కలిసి ప్రార్థనలో పాల్గొన్నారు. యునైటెడ్ క్రిస్టియన్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా ప్రెసిడెంట్ జవహర్ ఆధ్వర్యంలో ఫాదర్ మోజేష్ ఈ ప్రార్థనలు నిర్వహించారు. అనంతరం శివనాథ్ మాట్లాడుతూ... బైబిల్‌లో తోటి వారికి సాయపడాలనే వాక్యాలను గత రెండేళ్లుగా ఆచరిస్తున్నాను. ఎంతోమందికి అన్న కాంటీన్ ద్వారా కడుపు నింపుతున్నాను. నేను మాటలు చెప్పను.. ఏదైనా చేతల్లో చేసి చూపిస్తాను. పార్టీ అధికారంలో ఉన్న లేకపోయినా టీడీపీ నాయకులు ఎప్పుడు ప్రజలకి అందుబాటులోనే ఉంటారు అని అన్నారు. ఈ ప్రాంతంలోని బడుగు బలహీన వర్గాల పేద ప్రజలు స్వయం ఉపాధి ద్వారా జీవనోపాధి కల్పించేందుకు తోపుడు బండ్లు, కుట్టు మిషన్లు, ఇస్త్రీ పెట్టెలు అందించామని తెలిపారు. విజయవాడలోని పేద ప్రజలు స్వయం ఉపాధితో వారి కాళ్లపై వారే నిలబడేలా, రాబోయే టీడీపీ ప్రభుత్వంలో బ్యాంక్ మేనేజర్లతో మాట్లాడి స్వయం ఉపాధి పథకాలు కల్పిస్తామన్నారు. అలాగే చర్చ్ కమ్యూనిటీ హాల్ నిర్మించేందుకు సొంత నిధులతో సాయం చేస్తానని శివనాథ్ మాటిచ్చారు. ఈ కార్యక్రమంలో 46 డివిజన్ అధ్యక్షులు అమిర్ భాష - షర్మిల, డివిజన్ ఉపాధ్యక్షులు బాదర్ల శివ, జనసేన నాయకులు బుద్ధుని ప్రసాద్, వద్దాది రాజేష్, బేరద లోకేష్, పోకల నాగబాబు , తెలుగుదేశం నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# పేదలకు టిడ్కో ఇళ్లను ఎందుకు ఇవ్వడం లేదు?

**- ప్రభుత్వాన్ని ప్రశ్నించిన టీడీపీ నేత వెనిగండ్ల రాము**

గుడివాడ (చైతన్యరథం): వైసీపీ ప్రభుత్వంలో పేదలకు ఎందుకు టిడ్కో ఇళ్లను ఇవ్వడం లేదని గుడివాడ టీడీపీ ఇన్‌ఛార్జ్ వెనిగండ్ల రాము ప్రశ్నించారు. ఆదివారం టీడీపీ ఆధ్వర్యంలో ఛలో టిడ్కో కాలనీకి పిలుపునిచ్చారు. టీడీపీ కార్యాలయం ప్రజా వేదిక నుంచి భారీ బైక్ ర్యాలీగా కాలనీకు టీడీపీ జనసేన పార్టీల శ్రేణులు చేరుకున్నారు. అధ్వాన్నంగా ఉన్న కాలనీ పరిస్థితులను పరిశీలించారు. కాలనీలో పర్యటిస్తున్న రాముకు కాలనీ నివాసితులు సమస్యలు వివరించారు. ఈ సందర్భంగా రాము మాట్లాడుతూ... టీడీపీ - జనసేన ప్రభుత్వంలో టిడ్కో ఇల్లు అన్ని ఉచితంగా అయ్యేటట్లు చేసే బాధ్యత నాదని హామీ ఇచ్చారు. అద్భుతమైన మౌలిక సదుపాయాలు కల్పించి, అందమైన కాలనీగా టిడ్కోలే అవుట్ అభివృద్ధి చేస్తానని తెలిపారు. ప్రజల రవాణాకు అనుకూలంగా టిడ్కో కాలనీలో బస్టాప్ ఏర్పాటు చేస్తామని తెలిపారు. ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను ఎన్నటికీ మరువనని, రెండు నెలల తర్వాత తమ ప్రభుత్వంలో అన్ని పనులు చేపడతామని అన్నారు. మంచి సమాజం కోసం పాటు పడుతున్న టీడీపీ అధినేత చంద్రబాబు, జనసేన చీఫ్ పవన్ కళ్యాణ్‌కు ప్రజలందరూ మద్దతుగా నిలవాలని తెలిపారు.

80శాతం పూర్తయిన ఫ్లాట్లను, మిగిలిన 20 శాతం పూర్తి చేయడానికి వైసీపీ ప్రభుత్వానికి 4 ఏళ్లు పట్టిందని వివరించారు. ఎన్నికల్లో ఇళ్లు ఉచితంగా ఇస్తానని హామీ ఇచ్చిన జగన్మోహన్ రెడ్డి ప్రజలను మోసం చేశారని మండిపడ్డారు. ప్రభుత్వ పర్యవేక్షణ లేకపోవడంతో ప్రజల దుస్థితి దారుణంగా ఉందని చెప్పారు. కనీసం తాగునీరు లేకపోవడంతో ప్రజలు పడుతున్న కష్టాలకు చలించి పోయానని అన్నారు. టీడీపీ అధికారంలోకి వచ్చిన తర్వాత కాలనీలో తాగునీటి సరఫరాకు పది ట్యాంకర్లు ఏర్పాటు చేస్తామని వివరించారు. ప్రజల కష్టాలు పరిష్కారం అయ్యేలా ఇప్పటికైనా మున్సిపల్ అధికారులు ట్యాంకర్లకు అనుమతులు ఇచ్చి నీటిని ఇవ్వాలని అన్నారు. చంద్రబాబు ప్రజల కోసం చక్కటి ఇల్లు కడితే, వైసీపీ ప్రభుత్వ చేతకాని తనం వల్ల టిడ్కో కాలనీ మురికివాడగ మారుతుందని ధ్వజమెత్తారు. కనీస మౌలిక వసతులు కూడా కల్పించకుండా, ఇచ్చిన ఇళ్లలో ప్రజలు ఎలా ఉంటారని వెనిగండ్ల రాము ప్రశ్నించారు.



